ప్రజాశక్తి
సోమవారం 23 జనవరి 2023 8 పేజీలు

ఎన్‌టిఆర్ కృష్ణా

తడిచిన ధాన్యం అమ్ముడుపోయేనా?

- ఆందోళనలో అన్నదాతలు
- నేడు ఎపి కౌలు రైతు సంఘం ఆధ్వర్యంలో మొవ్వ తహశీల్దార్‌తో రాయభారం

ప్రజాశక్తి-మొవ్వ: డిసెంబర్‌లో కురిసిన అకాల వర్షాలకు తడిచిన ధాన్యం అమ్మకాల్లో రైతులు, కౌలు రైతులు తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిబంధనలు సడలించకపోవడంతో మిల్లర్లు అడిగిన ధరకే అమ్ముకోవాల్సిన దుస్థితి ఏర్పడింది. ఈ నేపథ్యంలో ఎపి కౌలు రైతు సంఘం మొవ్వ మండల కమిటీ ఆధ్వర్యంలో తహశీల్దార్‌తో రాయబారం కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించనున్నారు. మండలంలో తుఫాను సమయంలో కోత కోసి ఉన్న వేలాది ఎకరాల్లోని వరి పనలు వర్షపు నీట తడిచాయి. పనలు పోగేసి కట్టేత పూర్తి చేసిన పొలాల్లోనూ,

ధాన్యాన్ని పరిశీలిస్తున్న ఎపి రైతు సంఘం నాయకులు (ఫైల్)

కుప్పల్లోకి నీరు చేరింది. తడిచిన పనలకు సంబంధించిన ధాన్యంలో నూక శాతం ఎక్కువవుతోంది. తడిచిన కుప్పల్లోని ధాన్యం (మిగతా 6లో)

నేడు క్యూబా సంఘీభావ సభ

చేగువేరా కుమార్తె డాక్టర్ అలైద గువేరా, మనుమరాలు ప్రొఫెసర్ ఎస్తిఫినా గువేరా రాక

ప్రజాశక్తి-విజయవాడ: విశ్వవ్యాప్తంగా విప్లవోద్యమాలకు నిరంతర స్ఫూర్తి చేగువేరా. ఆయన కుమార్తె, పిల్లల వైద్య నిపుణురాలు డాక్టర్ అలైదా గువేరా, మనుమరాలు ప్రొఫెసర్ ఎస్తిఫినాగువేరా సోమవారం విజయవాడకు రానున్నారు. సోమవారం సాయంత్రం ఐదు గుంటలకు విజయవాడలోని మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రం (ఎంబివికె) ఆడిటోరియంలో జరిగే క్యూబా సంఘీభావ సభలో వారు ముఖ్య అతిథులుగా ప్రసంగించనున్నారని నిర్వాహకులు తెలిపారు. వారి ప్రయాణ షెడ్యూల్‌లో వచ్చిన మార్పుల కారణంగా సభ సాయంత్రం 5 గంటలకు ఖచ్చితంగా ప్రారంభమై ఏడు గంటలకు ముగియనుందని తెలిపారు. సరిగ్గా 35 ఏళ్ల క్రితం అలైదా గువేరా విజయవాడ పర్యటనకు వచ్చిన విషయం తెలిసిందే. 1987లో విజయవాడలో జరిగిన సామ్రాజ్యవాద వ్యతిరేక సభలో ఆమె మాట్లాడారు.

ప్రశాంతంగా కానిస్టేబుల్ పరీక్ష

పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు

ప్రజాశక్తి-ఎద్యుకేషన్, మచిలీపట్నం అర్బన్

ఆంధ్రప్రదేశ్ స్టేట్ లెవల్ పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు (ఎపిఎస్‌ఎల్‌పిఆర్‌బి) ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన పోలీస్ కానిస్టేబుల్ పరీక్ష ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల్లో ప్రశాంతంగా జరిగింది. అన్ని పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. పరీక్షా కేంద్రాల్లో పరీక్ష నిర్వహణ, సదుపాయాలను కృష్ణాజిల్లా ఎస్‌పి జాషువా, విజయవాడ సిపి కాంతిరాణా టాటా పరిశీలించారు. పరీక్ష హాల్లోకి అభ్యర్థులను పూర్తిస్థాయిలో తనిఖీలు నిర్వహించిన తరువాతనే అనుమతించారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ అన్ని పరీక్షా కేంద్రాల వద్ద పరీక్షను పారదర్శకంగా నిర్వహించినట్లు తెలిపారు. ఎన్‌టిఆర్ జిల్లా వ్యాప్తంగా 61 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయగా, పరీక్షకు సుమారు 98 శాతం మంది హాజరయ్యారన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా నిర్వహించామన్నారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద ఎసిపి అధికారి పర్యవేక్షణలో ఎస్ఐ స్థాయి అధికారులను నియమించినట్లు తెలిపారు. ఈ పరిశీలనలో డిసిపిలు డి.మేరిప్రశాంతి, మోకా సత్తిబాబు, కె.శ్రీనివాస్ పాల్గొన్నారు.

కృష్ణాజిల్లా వ్యాప్తంగా 27 పరీక్షా కేంద్రాల్లో 18,062 మందికి (మిగతా 6లో)

పేద మహిళలకు ఆర్థిక భరోసా కల్పనకు కృషి

- ద్వాక్రా గ్రూపులకు సకాలంలో రుణాలు మంజూరు
- ఇతర పథకాలూ వర్తింపు
- ఇంటర్వ్యూలో డిఆర్‌డిఎ పిడి పి.శివరామప్రసాద్

ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి

స్వయం సహాయక సంఘాల్లోని పేద మహిళలకు ఆర్థిక భరోసా కల్పించడం ద్వారా వారి పరపతి పెంచాలనే ప్రభుత్వ లక్ష్యాన్ని సాకారం చేసేందుకు కృషి చేస్తున్నామని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ-వైఎస్సార్ క్రాంతి పథం (డిఆర్‌డిఎ) ప్రాజెక్టు డైరెక్టర్ పి.శివరామప్రసాద్ చెప్పారు. ద్వాక్రా గ్రూపులకు సకాలంలో రుణాలు మంజూరు చేస్తున్నామని చెప్పారు. గ్రూపుల్లోని మహిళలకు అందుతున్న రుణాలు, ప్రభుత్వ పథకాల గురించి శివరామప్రసద్ ప్రజాశక్తికి ఇచ్చిన ఇంటర్వ్యూలో వివరించారు. ఆర్థిక అవకతవకలు జరగకుండా గ్రూపుల లావాదేవీలను ఆడిట్ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. మిగతా విషయాలు ఆయన మాటల్లోనే...

ప్రశ్న: జిల్లాలో ఎన్ని డ్వాక్రా గ్రూపులకు రుణాలు ఎంత మంజూరయ్యాయి?

గ్రామీణ 1177 గ్రామైఖ్య సంఘాలు 31,834 డ్వాక్రా గ్రూపుల్లో 3,29,539 మంది సభ్యులున్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో 17,712 గ్రూపులకు రూ.735 కోట్ల 68 లక్షలు రుణాలు ఇవ్వాలని లక్ష్యం. ఇప్పటివరకు 12,358 గ్రూపులకు రూ.755.13 కోట్లు బ్యాంకు లింకేజీ రుణాలు మంజూరయ్యాయి.

ప్ర: గ్రూపుల్లో అవినీతిని ఎలా అరికట్టడానికి ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

అవినీతిని అరికట్టడానికి గ్రూపుల లావాదేవీలపై ఆడిట్ చేస్తున్నాం. 72 టీమ్‌లను ఏర్పాటు చేశాం. 10 వేల గ్రూపులు ఆడిట్ పూర్తయ్యింది. ఆర్థిక లావాదేవీల నిర్వహణలో జరుగుతున్న లోపాలను గ్రూపు సభ్యులకు తెలియజేస్తున్నాం. సవరించుకోవడానికి అవకాశం (మిగతా 6లో)

ప్రభుత్వ విద్యను కాపాడుకుందాం

ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు

ప్రజాశక్తి-నందిగామ: ప్రాథమిక పాఠశాల వ్యవస్థను బలోపేతం చేసుకోవడం ద్వారానే ప్రభుత్వ విద్యా రంగాన్ని కాపాడుకోగలుగుతామని, ఆ బాధ్యతను ప్రజలతో కలిసి ఉపాధ్యాయులు తీసుకోవాలని ఎంఎల్‌సి కెఎస్ లక్ష్మణరావు అన్నారు. ఎన్టీఆర్ జిల్లా యుటిఎఫ్ మొదటి కౌన్సిల్ సమావేశం నందిగామ శ్రీ వెంకటేశ్వర కళ్యాణ మండపంలో ఆదివారం జిల్లా అధ్యక్షులు కె.శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా లక్ష్మణరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జాతీయ విద్యా విధానం విద్యా రంగంలో వినాశక విధానమన్నారు. విద్య కార్పొరేటీకరణ వల్ల కొన్ని వర్గాలను విద్య దూరమవుతుందన్నారు. ప్రాథమిక పాఠశాలల విలీనాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. సిపిఎస్ పెన్షన్ విధానంపై ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్

మాట్లాడుతున్న ఎమ్మెల్సీ లక్ష్మణరావు

చేశారు. నందిగామ ఎమ్మెల్యే మొండితోక జగన్మోహన్‌రావు మాట్లాడుతూ జాతీయ విద్యా విధానంలో ఒడిదుడుకులు ఉన్నాయని, పాఠశాలల విలీనం వల్ల సమస్యలు కూడా ఉన్నాయని వాటి పరిష్కారం కోసం కృషి చేస్తామని అన్నారు. పాఠశాలల అభివద్ధిలో ఉపాధ్యాయులు భాగస్వామ్యం కావాలని కోరారు. యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఉత్తమ పౌరులను తయారు చేయడం ఉపాధ్యాయుల బాధ్యతని, ఈ బాధ్యతను ప్రతి ఉపాధ్యాయుడు చిత్తశుద్ధితో నిర్వర్తించాలని తెలిపారు. ఉపాధ్యాయుల జాబ్‌చార్ట్ ప్రకారం పని చేస్తూనే ప్రజాస్వామ్యంగా వ్యవహరిస్తున్న విద్యారంగంలో ప్రైవేటీకరణ విధానాలను ప్రతిఘటించాలని కోరారు. సిపిఎస్ రద్దయ్యే దాకా పోరాటాన్ని కొనసాగిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. (మిగతా 6లో)

కార్పొరేట్లను ప్రోత్సహిస్తోన్న కేంద్రం

ఎపి చేతివృత్తిదారుల సమన్వయ కమిటీ రాష్ట్ర కన్వీనర్ ఎం.భాస్కరయ్య

ప్రజాశక్తి-గుడివాడ

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చేతివత్తిదారులకు మేలు చేయకపోగా కార్పొరేట్ శక్తులను ఆహ్వానిస్తూ వారిని దగా చేస్తోందని ఎపి చేతివత్తుదారుల సమన్వయ కమిటీ రాష్ట్ర కన్వీనర్ ఎం.భాస్కరయ్య విమర్శించారు. కృష్ణాజిల్లా గుడివాడలో చిక్కవరపు వెంకట రెడ్డయ్య అధ్యక్షతన ఆదివారం ఎపి చేతి వత్తిదారులకృష్ణాజిల్లా సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. భాస్కరయ్య మాట్లాడుతూ చేతివృత్తిదారుల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్య ధోరణిని విడనాడాలని కోరారు. కేంద్రంలో పాలిస్తున్న బిజెపి ప్రభుత్వం, ప్రధానమంత్రి మోడీ బీసీ అని చెప్పుకుంటూ ఆ విభాగంలోని వృత్తిదారులకు మేలు చేయకపోగా మహాత్మా గాంధీ పథకం, రాష్ట్రీయ వికాస్ పథకం, బెట్ పాలక్, భీమా యోజన పథకాలను రద్దు చేసిందన్నారు. ఉత్పత్తి వృత్తులకు మార్కెట్ సౌకర్యం ఏర్పాటు చేయకుండా, సేవావృత్తులకు గ్యారెంటీ లేకుండా, కార్పొరేట్ శక్తుల్ని ప్రోత్సహిస్తూ చేతివృత్తులని ధ్వంసం చేస్తోందన్నారు. రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వం 56 కార్పొరేషన్లను ఏర్పాటుచేసి వృత్తిదారులకు చేసిందేమీ లేదన్నారు. కోపరేటివ్ యాక్ట్ ప్రకారం రిజిస్ట్రేషన్ చేసుకున్న వేలాది సొసైటీలను రద్దు చేస్తూ కార్పొరేషన్ ఏర్పాటు చేసి విధివిధానాలను నిర్ణయించకుండా వత్తిదారులకు చేసిందేమీ (మిగతా 6లో)

రాష్ట్ర సదస్సు పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

ఐతవరంలో రోడ్డు ప్రమాదం

ప్రజాశక్తి-నందిగామ : నందిగామ మండలం ఐతవరం మద్రాస్ ఫిల్టర్ కాఫీ సమీపంలో ఆదివారం జరిగిన రోడ్డుప్రమాదంలో నలుగురు వ్యక్తులు గాయపడ్డారు. ఓవర్ స్పీడ్ గా వెళుతున్న కారు బోల్తా పడి ముందు వెళుతున్న బైక్ పై పడడంతో నలుగురు గాయపడ్డారు. కారులో ప్రయాణిస్తున్న ముగ్గురు వ్యక్తులు, బైక్ పై ఉన్న వ్యక్తి పరిస్థితి విషమంగా నందిగామ ప్రభుత్వ ఆస్పత్రి లో చికిత్స చేసి విజయవాడ తరలించారు. కారు అతి వేగంగా ఉండటమే ప్రమాదానికి కారణ గా పోలీసులు ప్రాథమిక నిర్ధారణ వచ్చారు.

కుంటుపడిన రాష్ట్రాభివృద్ధి : టిడిపి

ప్రజాశక్తి- వత్సవాయి : రాష్ట్ర పాలనపై ప్రజల విసుగెత్తి పోయారని తెలుగుదేశం పార్టీ జాతీయ కోశాధికారి, జగ్గయ్యపేట మాజీ శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ అన్నారు. మండలంలోని కన్నెవీడు గ్రామంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వడ్లమూడి రాంబాబు ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అభివద్ధి రోజురోజుకి కుంటిపడిపోతుందని, ధరలు రోజురోజుకు పెరుగుతున్నాయని అన్నారు. గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కర్నాటి రఘు, పార్లమెంట్ తెలుగు యువత సెక్రెటరీ ఆదిమళ్ళ రమేష్ బాబు, కర్నాటి ప్రసాద్, కర్నాటి శ్రీను దారావత్ నాగ నాయక్ పాల్గొన్నారు. **ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం** రాష్ట్రంలో ప్రతి వర్గానికి అండగా నిలవడానికి లోకేష్‌బాబు యువగళం పేరుతో పాదయాత్ర చేస్తున్నారని ఈ కార్యక్రమంలో అందరూ భాగస్వామ్యమై అండగా నిలవాలని మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవినేని ఉమా మహేశ్వరరావు పిలుపునిచ్చారు. ఇబ్రహీంపట్నం మండలం ఈలప్రోలు గ్రామంలో జరిగిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కరెంటు చార్జీలు విపరీతంగా పెరిగిపోయాయని బస్సు చార్జీలు పెంచేసి దోచుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కేశినేని నాని జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఎంపీ కేశినేని శ్రీనివాస్ (నాని) జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీరాం సాయి ప్రసాద్, శ్రీరామ్ చిన్నబాబు తెదేపా నేతలతో కలిసి పాల్గొని కేక్ కటింగ్ చేసి ఎంపీ కేసినేని నాని కి శుభాకాంక్షలు తెలిపారు. మేక వెంకటేశ్వర్లు, షేక్ సత్తార్, తాళ్లూరి వెంకటేశ్వరరావు, గుంజ నరసయ్య, వేదులాపురి సైద, వార్డ్ కౌన్సిలర్లు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-నందిగామ** : నాని జన్మదిన వేడుకులు నందిగామ పట్టణంలో రెండు వర్గాలుగా వీడి పోయి వేర్వేరుగా ఆదివారం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కార్యాలయం లో కేశినేని శ్రీనివాస్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. టిడిపి నాయకులు అమ్మినేని జ్వాలా ప్రసాద్ ,కొండూరు వెంకటరమణ, కోవెలమూడి సురేష్, ఈపూరి నాగేశ్వరరావు, పంగా సతీష్, కొంగర శ్రీకాంత్ యూత్ పాల్గొన్నారు. అలాగే హైకోర్టు న్యాయవాది ఎక్కిరాల హనుమంతరావు ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు వద్ధులకు అరటి పండ్లు బ్రెడ్డు పంపిణీ చేశారు. అనంతరం గాంధీ సెంటర్ లో కేక్ కటింగ్ నిర్వహించి అరటి పండ్లు, బ్రెడ్డు పంపిణ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వాసిరెడ్డి ప్రసాద్ ,దాసరి ఏసుప్రభు, దాములూరి మధుసూదన్‌రావు పాల్గొన్నారు. అలాగే మండలంలోని మాగల్లు కె కే వద్ధాశ్రమంలో విజయవాడ మైనార్టీ సెల్ పార్లమెంట్ అధ్యక్షులు, ఆశ్రమ నిర్వాహకులు షేక్ కరిముల్లా ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆశ్రమంలో నాని చిత్రపటానికి పాలాభిషేకం చేసి కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వద్ధులకు దుప్పట్లు, స్వీట్స్, పండ్లను పంపిణీ చూశారు. మాజీ జెడ్పీటీసీ సభ్యులు వాసిరెడ్డి ప్రసాదు, సీనియర్ నాయకులు దాములూరి మధుసూదన్ రావు, దాసరి ఏసుప్రభు పాల్గొన్నారు. **ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం** : కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలోని కొంపడల్లి స్టేషన్ సెంటర్ టిడిపి కార్యాలయంలో నాయకులు కేక్‌కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పేదలకు పండ్లు పంపిణీ చేశారు. స్థానిక మాజీ ఎంపిటీసి ఎంఎ హైదర్ టిడిపి పార్టీ మాజీ అధ్యక్షులు చిమటా ప్రసాద్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి సాకిరి వెంకట నరసయ్య మాజీ వార్డు నెంబర్ బాలాజీ, చిట్టిబాబు పాల్గొన్నారు. అలాగే ఇబ్రహీంపట్నం 22 వ డివిజన్‌లో కేశినేని నాని పుట్టిన రోజు సంద ర్భంగా బొమ్మసాని సుబ్బారావు ఆధ్వర్యంలో కేకు కట్‌చేసి వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. నల్లమోతు సుందరం టిడిపి సీనియర్ నాయకులు రాష్ట్ర ఎస్‌సి సెల్ సీనియర్ నాయకుడు వల్లూరి జనార్ధన స్వామిదాస్, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

గంగినేనిలో ఇరు గ్రూపుల ఘర్షణ

- పలువురికి గాయాలు

ప్రజాశక్తి-మైలవరం : విద్యుత్ స్తంభం ఏర్పాటు విషయమై ఇరు వర్గాలకు ఏర్పడ్డ వివాదం చిలికి చిలికి గాలివానలా మారి చివరికి వైకాపా వారిపై దాడికి కారణమైంది. ఈ సంఘటన ఎన్టీఆర్ జిల్లా, జి. కొండూరు మండలం, గంగినేని గ్రామంలో, శనివారం రాత్రి చోటుచేసుకుంది. సేకరించిన వివరాల ప్రకారం గంగినేని సర్పంచి పిల్లి.రామారావు, ఆయన ఇంటి సమీపంలో పంచాయతీ కి చెందిన స్థలంలో విద్యుత్ స్తంభం ఏర్పాటు చేస్తున్నారు. సమీపంలో ఉన్న తేదేపా నాయకుడు నక్కన భోయిన తిరుపతిరావు, ఆయన సోదరుడు సుబ్బారావు, కుమారుడు శ్రీధర్లు, కుటుంబ సభ్యులు, స్తంభం వెయ్యటానికి వీలు లేదంటూ తిట్లు దండకం అందుకున్నారు. ఇరువురికి మాట మాట పెరిగి, యుద్ధానికి దారి తీసింది. ఈ క్రమంలో సర్పంచి రామారావు, తిరుపతిరావు, జి.కొండూరు పోలీస్ స్టేషన్లో పరస్పరం ఫిర్యాదు చేసుకున్నారు. అనంతరం రాత్రి సమయంలో సర్పంచ్ రామారావు బంధువు, సాగర్ పుల్లారావు, తే దేపా నాయకుడు చింతలచెరువు. పుల్లారావు, మాట్లాడుతున్నాడు. అనూహ్యంగా 30 మంది తెదేపా నాయకులు సర్పంచ్ ఇంటిపై,వైకాపా నాయకులపై, రాడ్లు, కర్రలతో, దాడి చేసి, వాహనాలను ధ్వంసం చేశారు. ఈ సంఘటనలో సర్పంచ్ వర్గీయులు సాగర్. పుల్లారావు చేయి విరిగింది. శివకష్ణకు తలకు గాయం అవ్వడంతో మైలవరం ప్రభుత్వ ఆసుపత్రికి వీరిద్దరిని తరలించారు. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని ఇరు వర్గాలను చెదరగొట్టారు. అనంతరంమైలవరం ఎసిపి. రమేష్, సిఐ. రమేష్, జి. కొండూరు ఎస్ఐ.ధర్మరాజు గంగినేని గ్రామాన్ని సందర్శించారు. తెదేపా వారితో ప్రాణహాని ఉందని సర్పంచి పిల్లి. రామారావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

పరీక్షా కేంద్రాల్లో తనిఖీలు

కంచికచర్లలో...

విలపిస్తున్న యువతి

కానిస్టేబుల్ రాత పరీక్షల కోసం ఉచిత బస్సులు

ప్రజాశక్తి-కంచికచర్ల : కంచికచర్ల లో ఆదివారం పోలీస్ కానిస్టేబుల్ రాత పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. కంచికచర్ల మండలంలో 5 సెంటర్లులో 4072 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరుకావాల్సి ఉండగా 3524 మంది హాజరయ్యారు. 568 మంది గైర్హాజరైనట్లు సిఐ ఐవి నాగేంద్ర కుమార్, ఎస్ఐ పివియస్ సుబ్రహ్మణ్యం తెలిపారు. విజయవాడ డీసీపీ మేరి ప్రశాంతి మిక్ ఇంజనీరింగ్ కళాశాలలో పరీక్షా కేంద్రాన్ని సందర్శించారు. పరీక్షా హాలులో పరీక్షలు జరుగుతున్న తీరును పరిశీలించారు. నందిగామ ఏసిపి జి నాగేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు. **ప్రజాశక్తి - విజయవాడ రూరల్** : కానిస్టేబుల్ ఉద్యోగాలకు ప్రాథమిక రాత పరీక్ష కు విజయవాడ రూరల్ మండలంలో ఏర్పాటు చేసిన ఎనిమిది కేంద్రాల్లో నాలుగు వేల మంది అభ్యర్థులు హాజయ్యారు. నున్న వికాస్ లో మూడు, చైతన్య లో ఒకటి, గొల్లపూడి లో రెండు, ఎనికేపాడు లో రెండు కేంద్రాల్లో మొత్తం 4647 మంది అభ్యర్థులు కు గాను నాలుగు వేల మంది హాజరయ్యారు. **ప్రజాశక్తి-నందిగామ** : నందిగామ పోలీస్ కానిస్టేబుల్ పరీక్ష కేంధ్రాలను డిసిపి మేరీ ప్రశాంతి ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పకడ్బందీగా పటిష్ట బందోబస్తు మధ్య పరీక్షలు నిర్వహించామన్నారు. ప్రతి సెంటర్కు ఒక ఎస్సై సిబ్బందిని ఏర్పాటు చేసి పత్తిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామని తెలిపారు.

ఉచిత బస్సుల ఏర్పాటు : నందిగామలో కస్తాల మరియమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత కోచింగ్ సెంటర్ లో శిక్షణ పొందిన విద్యార్థులకు ఆదివారం జరిగిన రాతపరీక్షలో ఎమ్మెల్యే -ఎమ్మెల్సీ ల సొంత నిధులతో ఉచితంగా బస్సులు ఏర్పాటు చేసి పరీక్ష కేంద్రాలకు విద్యార్థులను పంపించారు.

నిమిషం ఆలస్యంతో యువతి కన్నీరమున్నీరు

నందిగామలో ఆదివారం జరిగిన కానిస్టేబుల్ ఎగ్జామ్ సెంటర్ కు నిమిషం ఆలస్యంగా రావటంతో యువతి కన్నీరు మున్నీరైంది. ఆగిరిపల్లి మండలంకు చెందిన రామాంజలి అనే యువతి ఆగిరిపల్లి నుంచి పొరపాటున చిన్న నందిగామ కు వెళ్లి అక్కడ నుంచి మళ్లీ నందిగామకు వచ్చేసరికి సమయం దాటిపోయింది. దీంతో ఆమెను పోలీసులు ఎగ్జామినేషన్ సెంటర్ గేటు వద్ద నిలుపుదల చేశారు. ఆ యువతి బోరున విలపించింది.

మానసిక ప్రశాంతతకు దోహదం

ప్రజాశక్తి - విజయవాడ రూరల్ : నవ సమాజం నిర్మాణం కోసం ధ్యాన మనోప్రస్థానం ఆచరించాల్సిన అవసరం ఉందని పలువురు అన్నారు. స్ఫూర్తి కుటుంబం ట్రస్ట్ ఆధ్వర్యంలో సమాజంలోని వివిధ వర్గాల మేధావుల సదస్సు విజయవాడ రూరల్ ,ప్రసాదంపాడు లోని శ్రీ శక్తి ఫంక్షన్ హాల్ లోఆదివారం జరిగింది. స్ఫూర్తి కుటుంబం ట్రస్ట్ ఆధర్ మేక రజనీకాంత్, మేనేజింగ్ ట్రస్ట్ సదాశివరావు జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమం ప్రారంబమైంది. విశాఖపట్నం హిందుస్థాన్ షిప్ యార్డ్ విశ్రాంత డిజిఎం టి బాలవెంకట్రావు సమావేశానికి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ నవ సమాజ నిర్మాణం కోసం ధ్యాన మనోప్రస్థానం, రిలీజియస్ హ్యూమానిటీ, ప్రాక్టికల్ ఫిలాసఫీ లను అందించారని తెలిపారు. ఈ సదస్సులో డిఆర్డిఓ శాస్త్రవేత్త సండుపల్లి ఈశ్వర ప్రసాద్, గీతం వైద్య కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ స్వరూప్ చందు బన్నాలి, వీటిపిఎస్ కెమిస్ట్ డాక్టర్ ఉలవపల్లి గంగాధర్ రెడ్డి, సంస్కృత అధ్యాపకులు డాక్టర్ వడ్డేపల్లి శ్రీనివాసరావు, సూపర్వైజ్ ఎండి ఎంఎ గుప్తా, న్యాయవాది గుంటూరు బాబు గణేష్, అధ్యాపకులు కోట కామేశ్వరరావు, మలినేని లక్ష్మయ్య ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ఏజీకే మూర్తి లు పాల్గొని చర్చాగోష్ఠి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్ఫూర్తి కుటుంబం ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

క్రెడాయ్ ఎపి బ్యాడ్మింటన్ విజేతలు వేదాద్రి, శ్రీనివాసరావు జంట

ప్రజాశక్తి - విజయవాడ రూరల్

విజయవాడ రూరల్ మండలం కొత్తూరు తాడేపల్లికి చెందిన ఇవిఇ ఫ్రెండ్స్ సర్కిల్ చైర్మన్, ఇంజనీర్ ఈడా వేదాద్రి, ఎం శ్రీనివాసరావు జంట క్రెడాయ్ ఎపి బ్యాడ్మింటన్ డబుల్స్ విజేతలుగా నిలిచాయి. విజయవాడలో జరిగిన క్రెడాయ్ టోర్నమెంట్‌లో సుమారు 32 జట్లు పొల్గనగా, వేదాద్రి, శ్రీనివాసరావు జోడి విజయం సాధించింది. వరుణ్ గ్రూపు ఆఫ్ కంపెనీస్ ఎండి ప్రభుకిశోర్ విజేతలకు బహుమతులను అందజేశారు.

లక్ష్మీ గణపతి దేవాలయ 24వ వార్షికోత్సవం

ప్రజాశక్తి -తిరువూరు

తిరువూరు బైపాస్ రోడ్డులోని శ్రీ లక్ష్మీ గణపతి దేవాలయ 24వ వార్షికోత్సవం ఆదివారం ఘనంగా జరిగింది. ఈసం దర్భంగా నిర్వహించిన అన్నదానం భక్తులతో కిటకిటలాడింది.. సుమారు ఐదువేల మంది భక్తులు భోజనం చేసి నట్లు దేవాలయం కమిటీ అధ్యక్షుడు వీరమాచినేని రాంబాబు, నాయకులు నంద్యాల ఆంజనేయులు, నాల్లా నర సింహారావు, పామర్తి ఏడుకొండలు, నోముల వేణు తెలిపారు. భక్తులకు అసౌకర్యం కలగ కుండా అన్ని ఏర్పా ట్లు చేశామన్నారు.

వ్యవసాయ తనిఖీ కేంద్రాలు ఏర్పాటు

ప్రజాశక్తి-నందిగామ : నందిగామలో మార్కెటింగ్ శాఖ సిబ్బంది ఆదివారం జాతీయ రహదారి పై తనిఖీలు నిర్వహించారు. మార్కెటింగ్ శాఖ కన్ను కప్పి వాణిజ్య పంటలకు చెస్ కట్టకుండా వెళ్తున్న కమిషన్ దారులకు వ్యవసాయమార్కెట్ శాఖ చెక్ పెట్టారు. నందిగామ శివారు ప్రాంతమంతా వ్యవసాయ తనిఖీ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు నందిగామ ఎఎంసి కార్యదర్శి శ్రీనివాసరావు తెలిపారు. ఇక తప్పనిసరిగా చెస్ కట్టాల్సిందే వ్యవసాయ మార్కెటింగ్ శాఖకు ఆదాయం సమకూర్చే దిశగా అధికారులు ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపారు. నందిగామ మండలం అంబారుపేట పాతూరు కోల్డ్ స్టోరేజ్ వద్ద నూతన వ్యవసాయ మార్కెట్ తనిఖీ కేంద్రం ఏర్పాటు చేసినట్టు తెలిపారు.

పత్తాలేని సాగర్ జలాల ఏఈ

నాట్లు వేసేందుకు సిద్ధమవుతున్న పొలాలు

ప్రజాశక్తి - గంపలగూడెం :కీలకమైన దాళ్వా సాగు సమయంలో రైతులకు అండగా నిలవాల్సిన గంపలగూడెం మండలానికి చెందిన సాగర్ జలాల ఎఈ పత్తాలేరని పలు గ్రామాల రైతులు వాపోతున్నారు. సదరు ఏఈకి ఫోన్ చేసినా తీయరని కొందరు అంటుంటే, మరికొందరు రైతులు ఏఈ ఎలా ఉంటాడో మాకు తెలియదని మరికొందరు అనడం విశేషం. దీర్ఘకాలికంగా గంపలగూడెం మండలంలో విధులు నిర్వహిస్తున్నారు. సాగర్ జలాల పంపిణీ కీలకంగా చూసుకోవలసిన ఏఈ ఎప్పుడూ అందుబాటులో ఉండడంలేదని అంటున్నారు. ప్రస్తుత సీజన్లో మండలంలోని 1500 ఎకరాలు దాళ్వా సాగుచేస్తున్నట్లు స్థానిక మండల వ్యవసాయ అధికారి బి సాయి శ్రీ తెలిపారు. సదరు ఆయకట్టుకు దమ్ములు చేసి, నాట్లు వేసేందుకు నీరు అవసరం అయితే గంపలగూడెం మండలంలోని ఊటుకూరు , గాదవారిగూడెం, ఆర్లపాడు, గొల్లపూడి తదితర గ్రామాల రైతులు సాగర్ జలాలు ఎప్పుడు వస్తాయో ఎప్పుడు ఆగుతాయో తెలియక ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. ఊటుకూరుకు చెందిన పలువు రైతులు ఏఈ ప్రభుత్వ సభలు, సమావేశాలకు పరిమితమవుతున్నారని, స్థానికంగా ఉండి రైతులకు మేలు చేయాల్సిన సమయంలో ఉండాలని కోరుచున్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు బైక్ ర్యాలీ

ప్రజాశక్తి-గుడివాడ

రోడ్డు ప్రమాదాల వల్ల ఏ ఒక్కరూ కూడా నష్టపోకూడదనే సంకల్పంతోనే రహదారి భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నానట్లు రవాణ శాఖ జిల్లా సీతాపతిరావు, గుడివాడ డిఎస్పి సత్యానందంలు అన్నారు. ఆదివారం 34వ జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా స్థానిక ఆర్‌టిసి బసుస్టాండ్ వద్ద రవాణా, పోలీస్, ఆర్టీసీ, రెవెన్యూ తదితర ప్రభుత్వ శాఖ ఆధ్వర్యంలో గుడివాడ పట్టణంలో హెల్మెట్ వినియోగం వల్ల కలిగే ప్రయోజనాలపై నిర్వహించిన అవగాహన బైక్ ర్యాలీలో ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు. డీఎస్పీ సత్యానందం, తాసిల్దార్ ఆంజనేయులు హెల్మెట్లు ధరించి బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిటిఓ సీతాపతిరావు మాట్లాడుతూ ప్రమాదాల బారినపడి ఒక్కరు కూడా నష్టపోకూడదని సంకల్పంతో స్వచ్ పక్వాడ నినాదంతో ఈ ఏడాది రోడ్డు భద్రత వారోత్సవాలు జరుగుతున్నా యన్నారు. ద్విచక్ర వాహన ప్రమాదాల్లో తలకు గాయాలు కావడంతోనే అనేకమంది మరణిస్తున్నారన్నారు. హెల్మెట్లు ధరించి వాహనం నడుపుతూ ప్రమాదాలు జరిగిన సమయంలో నష్టశాతం చాలా తక్కువగా ఉంటుం దన్నారు. ఈ వారోత్సవాల బైక్ ర్యాలీలో ఆర్‌టిఓ విజయసారధి, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ నిమ్మగడ్డ శ్రీనివాస్, ఆర్టీసీ డిపో అసిస్టెంట్ మేనేజర్ సత్య నారాయణ, ట్రాఫిక్ ఎస్ఐ ప్రసాదరావు, పలు ప్రభుత్వ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

అవగాహన బైక్ ర్యాలీని ప్రారంభిస్తున్న దృశ్యం

కొండాలమ్మ ఆలయానికి యాత్రికుల రద్దీ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : జిల్లాలో ప్రసిద్ధిగాంచిన వేమ వరం శ్రీ కొండలమ్మ అమ్మవారి దర్శనానికి ఆదివారం అధిక సంఖ్యలో భక్తులు దర్శనం చేసుకున్నట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి కానూరి సురేష్ బాబు తెలిపారు. భక్తులు అమ్మవారిని దర్శించుకొని పాల పొంగళ్ళు సమ ర్పించి వారి మొక్కుబళ్లను తీర్చుకున్నారు. భక్తులకు అసౌకర్యాలు కలగకుండా ఆలయ అధికారులు ఏర్పాట్లు చేశారు.

కిడ్నీ బాధితునికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-ఘంటసాల : మండల పరిధిలోని పాపవినాశనం గ్రామానికి చెందిన కిడ్నీ బాధితుడు నెరుసు ఉమాకాంత్‌కి చల్లపల్లి మండల కాపు సంక్షేమ సేన తరపున కమిటీ సభ్యులు, నాయకులు, బూరగడ్డ శ్రీనాథ్ సహకారాలతో ఘంటసాల మండల అధ్యక్షులు యార్ల కాంత్ ఆధ్వర్యంలో రూ.17 వేలు ఆర్థిక సహాయం ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా కొండవీటి శ్రీనివాస్ మాట్లాడుతూ కిడ్నీ సమస్యతో బాధపడుతున్న ఉమాకాంత్ కు కాపు నాయకులు ఆదుకోవటం సంతోషించదగ్గ విషయమన్నారు.

రామ్మూర్తికి నివాళి

ప్రజాశక్తి-గుడివాడ : స్థానిక శ్రీశ్రీశ్రీ మద్విరాట్ వీరబ్రహ్మేంద్రస్వామి దేవస్థానంలో ఆదివారం పండిత గానాల రామ్మూర్తి 131వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ విశ్వబ్రాహ్మణ ఐక్యవేదిక అధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం విశ్వబ్రాహ్మణ సీనియర్ నాయకులు యలమర్తి కోటేశ్వరరావును దుశాల్వతో ఘనంగా సత్కరించారు. విశ్వబ్రాహ్మణ సంఘ నాయకులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేత

ప్రజాశక్తి-చల్లపల్లి : మండల పరిధిలోని నడకుదురు పంచాయతీ శివారు రాముడుపాలెంకు చెందిన దళిత వైసిపి నాయకుడు మాతంగి కృష్ణమోహన్ శనివారం మృతిచెందగా ఆయన భౌతిక దేహాన్ని ఆదివారం పలువురు నాయకులు సందర్శించి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. కుటుంబానికి సానుభూతి తెలిపారు. చల్లపల్లి జెడ్పిటిసి సభ్యురాలు రాజులపాటి కళ్యాణి మతుని కుటుంబానికి పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. కష్ణమోహన్ కుమార్తెలను చదివించే బాధ్యత తీసుకుంటానని ఆమె హామీ ఇచ్చారు. హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా రాష్ట్ర చైర్మన్ రాజులపాటి శివప్రసాద్, మాజీ ఎంపిటీసీ కైలా దాస్ నివాళులు అర్పించారు.. చల్లపల్లి వైసిపి మండలాధ్యక్షుడు వేమూరి గోవర్ధన్ రావు,స్లిం మైనార్టీ నాయకులు పఠాన్ కరీముల్లా ఖాన్, అల్లంశెట్టి వెంకటాచలం, గంగాధర్, పెరికె నాగరాజు, రాజులపాటి బద్రి, మెండు వీరబాబు, స్థానిక నాయకులు పాల్గొని నివాళులర్పించారు.

29 నుంచి భావనారుషి స్వామి కళ్యాణ మహోత్సవాలు

మాట్లాడుతున్న ఆలయ కమిటీ చైర్మన్ అందె జగదీష్, కమిటీ సభ్యులు

ప్రజాశక్తి ఘంటసాల : ఘంటసాలలోని శ్రీ భద్రావతీ సమేత శ్రీ భావనారుషి స్వామివారి ప్రథమ వార్షిక కళ్యాణ మహోత్సవాలు ఈ నెల 29 నుంచి 31వ తేదీ వరకు జరుగుతాయని ఆలయ కమిటీ చైర్మన్ అంది జగదీష్ తెలియజేశారు. ఆదివారం ఆలయ ప్రాంగణంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 29వ తేదీ ఉదయం గణపతి పూజ, పుణ్యాహవచనం, మండపారాధన, అంకురార్పణ, బలిహరణ, ధ్వజారోహణము, శ్రీ స్వామివారిని పెండ్లి కుమారుడు, పెండ్లి కుమార్తె చేయుట, సాయంత్రం అంకురార్పణ, బలిహరణ, ధ్వజారోహణ జరుగుతుందన్నారు. 30వ తేదీ ఉదయం గణపతి పూజ, రుత్వికులచే హెూమము, సాయంత్రం జగాజ్యోతి ప్రజ్వళన, ఎదురుకోలు, రాత్రి 8 గంటల నుండి, స్వామివార్ల కళ్యాణ మహెూత్సవం నిర్వహించటం జరుగుతుందన్నారు. 31వ తేదీ ఉదయం గణపతి పూజ, మధ్యాహ్నం అన్నసమారాధన, సాయంత్రం రథముపై భద్రావతీ సమేత శ్రీ భావనారుషి స్వామివారి ఊరేగింపు, గ్రామోత్సవం, అనంతరం ధ్వజ అవరోహణ కార్యక్రమం, పవళింపు సేవతో కళ్యాణ మహెూత్సవాలు ముగుస్తాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మంటాడలో 'ఇదేం ఖర్మ రాష్ట్రానికి'

ప్రజాశక్తి-పమిడిముక్కల : వైయస్ జగన్మోహ న్‌రెడ్డి ప్రభుత్వం అవినీతిమయమైందని పామర్రు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వర్ల కుమార రాజా అన్నారు. ఆదివారం పమిడిముక్కల మండలంలోని మంటాడ గ్రామంలో 'ఇదేం కర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమంలో పాల్గొని ఇంటింటికి తిరిగి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్టీ రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించి పేదల సంక్షేమం కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టారని, అలాగే నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని అభివద్ధి పథంలో నడిచేలా చేశారన్నారు. ప్రస్తుత వైసిపి ప్రభుత్వం రైతులకు ధాన్యం కొనుగోళ్లలో గిట్టుబాటు ధర కూడా ఇవ్వడంలేదన్నారు. ఈ కార్యక్రమంలో జక్కా శ్రీనివాసరావు, కుమ్మర రామారావు, రాజేంద్రప్రసాద్, లక్ష్మీనారాయణ, లక్ష్మీ భవాని, సీతమ్మ పాల్గొన్నారు

కార్పొరేషన్లతో బీసీలకు ఒరిగింది శూన్యం : టిడిపి

ప్రజాశక్తి-కలెక్టరేట్(కృష్ణా) : ప్రభుత్వం 56 బీసీ కుల కార్పొరేషన్లకు సంబంధించిన పదవీ కాలాన్ని పొడిగించడం జరిగిందని, దీనివలన రాష్ట్రంలో ఏ ఒక్క బీసీకి ఉపయోగం లేదని టిడిపి రాష్ట్ర బీసీ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తి, రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి తాడి బోయిన చంద్రశేఖర్ యాదవ్, రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి గంజాం రాఘవేంద్రరావు అన్నారు. ఆదివారం స్థానిక పార్లమెంట్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి రాజకీయ నిరుద్యోగులకు పునరావసం కల్పించడమే తప్ప ఈ రాష్ట్రంలో బీసీలకు ఒరిగిందేమీ లేదని అన్నారు. గత రెండు సంవత్సరాలుగా ఈ రాష్ట్రంలో ఏ ఒక్క బీసీకి ఉపయోగపడని ఈ కార్పొరేషన్ చైర్మన్లు డైరెక్టర్లు ఏ మొహం పెట్టుకొని మరొకసారి పదవీ బాధ్యతలు తీసుకుంటున్నారో చెప్పాలని చెప్పాలని డిమాండ్ చేశారు. తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో బీసీలకు సబ్ ప్లాన్ తీసుకొచ్చి 34 వేల కోట్లు ఖర్చు చేశామని, అంతేకాకుండా బీసీ కార్పొరేషన్ బీసీ పెడరేషన్ల ద్వారా ఏడున్నర లక్షల మందికి వ్యక్తిగత రుణాలు ఇచ్చామన్నారు. ఎవరు ఎన్ని నిబంధనలు పెట్టిన ఈనెల 27వ తేదీ లోకేష్ పాదయాత్ర జరిగి తీరుతుందని, దీన్ని అపే శక్తి ఎవరికీ లేదని అన్నారు. ఈ సమావేశంలో కష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయ కార్యదర్శి బత్తిన దాస్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న టిడిపి నాయకులు

పేకాట శిబిరంపై పోలీసుల దాడులు

ప్రజాశక్తి-చల్లపల్లి : చల్లపల్లి మండల పరిధిలోని లంకతోటలో పేకాటాడుతున్నారన్న సమాచారం అందుకున్న ఇన్చార్జ్ ఎస్సై కుడిపూడి శ్రీనివాసరావు ఆదివారం పేకాట శిబిరంపై దాడి చేస నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద ఉన్న రూ.15,070ల నగదును సీజ్ చేసినట్లు ఎస్ఐ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ దాడిలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

అగ్నిప్రమాద కుటుంబానికి సాయం

ప్రజాశక్తి-కోడూరు : అగ్ని ప్రమాద బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని కోడూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బండే శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం కోడూరు గ్రామపంచాయతీ పరిధిలోని ముందడుగు గ్రామంలో రెండు రోజుల కిందట విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో సర్వస్వం కోల్పోయిన ఉప్పలపాటి శ్రీనివాసరావు కుటుంబాన్ని పరామర్శించి ఆరువేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు కాగిత రామారావు, బడే గాంధీ, బొడ్డు వెంకన్న, బండే వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సేవకు నిర్వచనం 'కఠారి'

ప్రజాశక్తి-గుడివాడ : సేవకు మరో పేరు, కార్మికులకు వెన్ను దన్నుగా నిలచిన వ్యక్తి మైలవరం వైసీపి నాయకులు కఠారి ఉమామహేశ్వరరావు అని అలాంటి వ్యక్తిని సత్కరించుకోవడం గొప్ప విషయమని మున్సిపల్ చైర్మన్ నుగలాపు వెంకటేశ్వరరావు అన్నారు. ఆదివారం స్థానిక అటోనగర్‌లోని శ్రీ శ్రీనివాస ఆటో ఇంజనీరింగ్ వర్క్స్‌లో నుగలాపు జయలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, మున్సిపల్ మాజీ చైర్మన్ నుగలాపు వెంకటేశ్వరరావు అధ్వర్యంలో కఠారి ఉమామహేశ్వరరావును ఘనంగా సత్కారించారు. ఈ కార్యక్రమంలో రవాణ కార్యలయం బ్రేక్ ఇన్స్‌ఫెక్టర్ శ్రీనివాసరావు. నుగలాపు జయలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ కార్యదర్శి నుగలాపు వెంకటసురేష్‌బాబు, నుగలాపు శ్రీనివాసరావు, మైలవరం వైసీపీ నాయకులు అప్పసాని సందీప్, సతీష్ పాల్గొన్నారు.

ధాన్యానికి మద్దతు ధర కల్పించాలి

ప్రజాశక్తి-గన్నవరం : ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించాలని రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి కె వివి పిప్రసాద్ కోరారు. ఆదివారం గన్నవరం సిపిఐ కార్యాలయంలో ఈ నెల 26న ట్రాక్టర్ ర్యాలీ పోస్టర్ ను ఆవిష్కరించారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు పండించిన పంటకు ఉత్పతిపై 50 శాతం పెంచి గిట్టుబాటు ధర కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమెండ్ చేశారు. వ్యవసాయ విద్యుత్ మీటర్లు ఇతర రాష్టలు వ్యతిరేకిస్తుంటే రాష్ట్రప్రభుత్వం విద్యుత్ మీటర్ల బిగించేందుకు ఎందుకు పునుకుందని విమర్శించారు.రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వెలగపూడి ఆజాద్, జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ ముక్కమాల ఉమామహేశ్వరవు పాల్గొన్నారు.

సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి-మోపిదేవి : మోపిదేవి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని యానిమల్ హస్బెండరీ డైరెక్టర్ డాక్టర్ అమరేంద్ర కుమార్ దంపతులు ఆదివారం దర్శించుకున్నారు. తొలుత నాగ పుట్టలో పాలు పోసి అనంతరం స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు వారికి స్వామి వారి చిత్రపటం, తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కష్ణాజిల్లా జాయింట్ డైరెక్టర్ డాక్టర్ చంద్రశేఖర్, మోపిదేవి పురిటి గడ్డ పశు వైద్యాధికారులు డాక్టర్ నందకిషోర్, డాక్టర్ మనోజ్, పశు వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

చిత్రపటం అందిస్తున్న ఆలయ అధికారులు

సబ్‌ప్లాన్ కాలపరిమితిని పొడిగించాలి : కెవిపిఎస్

మాట్లాడుతున్న కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి నటరాజు

ప్రజాశక్తి-తిరువూరు : ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టానికి కాల పరిమితిని పొడిగించి దళిత గిరిజను ల అభివద్ధికి నిధులు కెటాయించాలని కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి జి.నటరా జు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం కాలపరిమి తి ఆంధ్రప్రదేశ్ లో జనవరి 24 తో 10 సంవత్సరాల కాలపరిమితి పూర్తవు తున్నందున ప్రభుత్వం ఈచట్టాన్ని పొడిగిస్తూ ఆర్డినెన్ తీసుకురావాలని కుల వివక్ష వ్యతిరే పోరాట సంఘం (కెవిపిఎస్) ఆధ్వర్యంలో వివిధ, రాజ కీయ పార్టీల, దళిత, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో తిరువూరు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో మరుసకట్ల ప్రభాకర రావు అధ్యక్షతన ఆదివారం రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈసంద ర్భంగా నటరాజు మాట్లాడుతూ సిపిఎం, ఇతర వామపక్షాలతో పాటు కెవిపిఎస్, 135 ప్రజా సంఘాల చారి త్రాత్మక పోరాట ఫలితంగా ఏర్పడిన సబ్ ప్లాన్ చట్టం జనాభా నిష్పత్తి ప్రకా రం ఎస్సీ, ఎస్టీ తరగతులకు నిధులు కేటాయించి ఖర్చు పెట్టేందుకు ఏర్ప డిందన్నారు. సబ్ ప్లాన్ చట్టాన్ని పొడిగిస్తూ ప్రత్యేక అసెంబ్లీ ఏర్పాటుచేసి చట్టాన్ని నిర్ణయించాలని డిమాండ్ చేశారు. ఈచట్టం ఏర్పాట్లు అలసత్వం ఏమాత్రం తగదని రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న సిపిఎం పట్టణ కార్య దర్శి ఎం.నాగేంద్ర ప్రసాద్, జనసేన పార్టీ నాయకులు ఉయ్యూరు జయ ప్రకాష్, టిడిపి నాయకులు వాసం మునియ్య, బిఎస్పీ నాయకులు జి దేవా, మల్లాది అశోక్, వి. మల్లయ్య, ఎమ్మార్పీఎస్ నాయకులు ఎం.గోపాల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బి.రాము, హ్యూమన్ రైట్స్ కమిటీ నాయకులు జి.ఆదాం తదితరులు ప్రభుత్వాన్ని డి మాండ్ చేశారు. 26వ తేదీన కెవిపిఎ స్, దళిత, ఉద్యోగ, ప్రజా సంఘాలు ఉమ్మడిగా అబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన, అర్జీలు స మర్పించాలని పిలు పిచ్చారు. ఈకార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు కామాల రామా రావు, డప్పుకళాకారుల సంఘం జిల్లా కార్యదర్శి ఎం. కుటుంబరావు, చింత య్య, సిఐటియు నాయుకుడు ఎస్ వి భద్రం, బి.వెంకటేశ్వరరావు, ఆకుల రవి, కామాల రామారావు నాగరాజు,యం ఇస్రాయేల్ తదితరులు పాల్గొన్నారు.

కనీస పెన్షన్ రూ.9 వేలు ఇవ్వాలి

ప్రజాశక్తి - ఇబ్రహీం పట్నం : ఆల్ పెన్షనర్ అసోసియేషన్ కొండపల్లి మున్సిపాలిటీ ప్రథమ మహా సభ క్రాంతి కాన్వెంట్‌లో పెన్షనర్ అసోసి యేషన్ అధ్యక్షులు వై.జమ లయ్య అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభల సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఎన్‌ఏ శాస్త్రి మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం తక్షణమే ఈపిఎఫ్ 95 పెన్షనర్స్ అందరికీ కనీస పెన్షన్ 9 వేలు అమలుకు పార్లమెంటులో చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. పరిశ్రమల అభివృద్ధికి దేశ సంపద సృష్టికి కారణమైన ఉద్యోగులకు రిటైర్మెంట్ ప్రకటించిన తర్వాత కనీస వేతనం హైయర్ పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కొండపల్లి ఎపిహెచ్ఎమ్‌యల్ విటిపియస్ సిపిసి ఆర్‌టిసి పాల ఫ్యాక్టరీ ఇతర చిన్న సంస్థలో పనిచేసిన వారికి నేడు రూ.1000 నుంచి రూ.2200 మాత్రమే ఇస్తున్నారని, ఈ పెన్షన్ కుటుంబ పోషణకు ఎలా సరిపోతాయో కేంద్ర బిజెపి ప్రభుత్వం సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. హస్పిటల్ ఖర్చులు అనారోగ్య సమస్యలులాంటి కనీస అవసరాలు తీర్చే ప్రయత్నం చేయలేకపోవటం దుర్మార్గం అన్నారు. తక్షణమే పెన్షనర్‌లకుకనీస పెన్షన్ 9వేలు ఇవ్వాలని ఈ మహాసభ డిమాండ్ చేసింది. ఈ కార్యక్రమంలో కార్యదర్శి పి స్వామిదాసు కోశాధికారి డి వెంకటేశ్వరరావు విటిపియస్ పెన్షనర్ కొండలరావు నారాయణ బాబ్జి కామేశ్వరరావు సిపిసి ప్రకాష్ మరియదాస్ ఎపి హెచ్ఎంఎల్ జె హెచ్ వెంకటేశ్వరరావు రాజేంద్రప్రసాద్ ఏవిడి మల్లేశ్వరరావు ఏ నరసింహరావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎన్‌ఏ శాస్త్రి

నివాసయోగ్య ప్రాంతాలలో ఇళ్ల స్థలాలు ఇవ్వాలి : సిపిఎం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : పట్టణ, గ్రామాలలో నివాసయోగ్యంగా ఉన్న ప్రాంతాలలో లబ్ధిదారులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సిపిఎం నాయకులు కోటా కృష్ణ, కాకనబోయినా లింగారావు కోరారు.

మండలంలోని చిల్లకల్లు, ధర్మావర ప్పాడు తండా, పట్టణ సమీపంలోని తొర్రగుంటపాలెం, షేర్ మహమ్మద్ పేట, చిల్లకల్లు గ్రామాలలో ప్రభుత్వం లబ్ధిదారులకు ఇచ్చినటువంటి ఇళ్ల స్థలాలను ఆదివారం సిపిఎం బృందం సర్వే చేసి పరిశీలించింది. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు మాట్లాడుతూ ధర్మవర ప్పాడు తండా గ్రామంలో 182, షేర్ మహమ్మద్ పేట గ్రామంలో 507, చిల్లకల్లు, తొర్రగుంటపాలెం గ్రామాల్లో 1210 మంది లబ్ధిదారులకు ప్రభుత్వం స్థలాలు మంజూరు చేసిందన్నారు. ప్రస్తుతం చిల్లకల్లు, ధర్మవర ప్పాడు తండా, తొర్రగుంటపాలెం గ్రామాల్లో ఇచ్చినటువంటి స్థలాలపై కోర్టు స్టే ఉన్నాయని, ఈ స్థలాలకు ప్రత్యానమయంగా లబ్ధిదారులకు ఇళ్ల స్థలాలు ఇవ్వా లన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కోర్టు కేసుల్లో ఉన్న టువంటి స్థలాలకు ప్రత్యామ్నాయంగా మరో స్థలాలు ఇవ్వా లని చెప్పారని గుర్తు చేశారు. సిపిఎం నాయకులు దంతాల వెంకటేశ్వర్లు, జుజ్జువరకు వెంకటరావు, షేక్ మీరా సాహెబ్, చిల్లకల్లు మాజీ ఉప సర్పంచ్ షేక్ సుభాని పాల్గొన్నారు.

నిత్యాన్నదాన పథకానికి విరాళం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : మండలంలోని తిరుమలగిరి గ్రామములో గల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో జరుగుచున్న నిత్యాన్నదాన పథకానికి ఆదివారం జగ్గయ్యపేట పట్టణానికి చెందిన సముద్రాల సాంబశివరావు, సంధ్యకుమారి లు రూ.10,116 లు విరాళంగా ఆలయ అధికారులకు అందజేశారు. దాతలకు ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ పసుపులేటి రాధా సుబ్రహ్మణ్యేశ్వరరావు స్వామి వారి ప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేసినట్లు ఆలయ సహాయకమిషనర్, కార్యనిర్వహణాధికారి డి శ్రీరామ వరప్రసాదరావు తెలిపారు.

రక్షణ కల్పించాలని దళిత సర్పంచ్ వినతి



మాట్లాడుతున్న సర్పంచ్, తదితరులు

ప్రజాశక్తి మైలవరం : వెల్లటూరు గ్రామానికి చెందిన వైకాపా నాయకుడు రవీందర్ రాణాతో తనకు, తన కుటుంబానికి ప్రాణహాని ఉందని అదే పార్టీకి చెందిన వెల్లటూరు గ్రామసర్పంచి వేల్పురి సుజనామ్మ, తన కుటుంబ సభ్యులతో కలిసి ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం గ్రామంలోని బంధు చెరువు వెళ్లే సప్లై ఛానల్ వద్ద విలేకరులతో మాట్లాడుతూ రాణా గ్రామంలో కోట్లాది రూపాయలు, మట్టి ఇసుకను, దోచుకున్నారని ఆరోపించారు. పంచాయతీ అభివద్ధి కోసం రెండేళ్ల క్రితం 50 లక్షల రూపాయలు ఇస్తానన్నారని,నేటికీ ఇవ్వలేదు అన్నారు.దళిత సర్పంచ్ అయిన నేను ఏ పని చేయలేకపోతున్నానని, అభివద్ధిని అడ్డుకుంటున్నాడని విమర్శించారు.గ్రామంలో కులాలు,మతాలను, రెచ్చగొట్టి వర్గ విభేదాలు సష్టిస్తున్నారన్నారు. రెండు పర్యాయాలు సర్పంచ్ గా గెలిచామని,తెదేపా హయాంలోన ఎక్కువ గ్రామాభివద్ధి చేశామని, ఇప్పుడు అధికారంలో ఉన్న ఏమీ చేయలేని పరిస్థితి నెలకొందన్నారు. అధికార యంత్రాంగాన్ని గుప్పిట్లో పెట్టుకొని మాకు ఏ పని అవనీకుండా చేస్తున్నారన్నారు. అక్రమ మట్టి తోలకాలను అడ్డుకున్నందుకు కుట్రపూరితంగా తమ కుటుంబ సభ్యులపై దాడికి పాల్పడుతున్నారని, అన్నారు.జి కొండూరు పోలీస్ స్టేషన్లో మాకు రక్షణ కల్పించాలని, రాణా పై ఫిర్యాదు చేయనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో వెల్లటూరు గ్రామ పార్టీ అధ్యక్షులు పచ్చిగోళ్ళ. అభిజ్ఞ గో,బంధు చెరువు ప్రెసిడెంట్ ఈతకుల.వెంకటేశ్వరరావు, సర్పంచ్ భర్త,కుమారుడు, గ్రామస్తులు, పాల్గొన్నారు

కుటుంబ వ్యవస్థ బలోపేతం కావాలి

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : నానాటికి బలహీన పడుతున్న కుటుంబ వ్యవస్థ ఆందోళన కలిగిస్తుందని డాక్టర్ ఎల్ వి రావు అన్నారు. కర్లపాటి చారిటబుల్ ట్రస్ట్ వర్చువల్ గా ఏర్పాటు చేసిన వివాహానికి ముందుగా కౌన్సిలింగ్ ఆవశ్యకత పై ఆదివారం జరిగిన సమావేశంలో ఆయన ముఖ్య వక్తగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజురోజుకీ పెరుగుతున్న విడాకుల సంఖ్య భారతీయ సంస్కృతి, వివాహ వ్యవస్థ ఉనికికి ప్రశ్నార్థకంగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమ నిర్వాహకులు సామాజికవేత్త కర్లపాటి వెంకట శ్రీనివాసరావు మాట్లాడుతూ భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలకు మూలమైన వివాహ వ్యవస్థ, కుటుంబ వ్యవస్థల బలోపేతానికి మత, ధార్మిక స్వచ్ఛంద సంస్థలు కషి చేయాలని సూచించారు. అందులో భాగంగానే తామి కార్యక్రమాన్ని చేపట్టినట్టు తెలిపారు. పలువురు తల్లిదండ్రులు, యువతీ యువకులు, రిటైర్డ్ బ్యాంకు మేనేజర్ సాయి బాబు పాల్గొన్నారు.

గిడుగు రామ్మూర్తికి ఘన నివాళి

ప్రజాశక్తి -తిరువూరు

ఆధునిక తెలుగు భాష నిర్మాతల్లో ము ఖ్యులు, విద్యావేత్త, తెలుగు భాష పితా మహుడు గిడుగు వెంకట రామమూర్తి వర్ధంతిని స్థానిక సిద్ధార్థ స్కూల్ లో తెలుగు భాష సమితి అధ్యక్షులు తోట ఉమ మహేశ్వరరావు ఆధ్వర్యంలో ఆ దివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామమూర్తి చిత్ర పటాని కి పూలమాలవేసి నివాళులు అర్పిం చారు. ఈసందర్భంగా గిడుగు వెంకట రామమూర్తి జీవిత విశేషాలను ఉమా మహేశ్వరరావు వివరించారు. అచ్చ తెలుగు చిచ్చర పిడుగు గిడుగని కొని యాడారు. విద్యార్థులు ఉన్నత చదు వులలో రెండవ సబ్జెక్టు గా తెలుగు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో కరస్పాండెంట్ యు. చక్రపాణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న నాటిక ప్రదర్శనలు

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : సుంకర టి. కృష్ణ మెమోరియల్ నాగార్జున కళాపరిషత్ కొండపల్లి వారి నిర్వహణలో 15వ ఆహ్వాన నాటిక ప్రదర్శనలు రెండోరోజు ఆహ్లాదకర వాతావరణంలో సాగాయి. రెండవ రోజు కళాంజలి 'హైదరాబాద్ వారి మనిషి మంచోడే' నాటిక కాటా సుబ్బారావు రచించగా జెట్టి హరిబాబు దర్శకత్వం వహించి ప్రదర్శించారు. ధనం మూలం ఇదమ్ జగత్ అనే నానుడిని ఇతివృత్తంగా తీసుకుని ధనం మనిషిని నడుపుతున్న ఇంధనమంటూ ఆ ధనం కోసం అందరూ ఒక్కోలా నటిస్తుంటారనీ, తేరగా వచ్చింది తెల్లారే పోతుంది... కష్టపడిందే కలకాలం వుంటుందనే భావన వచ్చేలా కథాంశాన్ని హస్య రసంతో జోడించి మనిషి మంచోడే నాటికను చక్కగా ప్రదర్శించారు. రెండవ నాటిక అనుకున్నదొకటి అయ్యిందొకటి హస్య

సన్నివేశాలతో సాగిన నాటిక పెళ్ళి కాని యువకుడు తనకు పెళ్ళి అయ్యిందంటూ అబద్ధం చెప్పి ఇల్లు అద్దెకి తీసుకుని ఇంటిఓనర్‌ని నమ్మించడం కోసం పడరాని పాట్లే ఈ నాటిక లోని కథాంశం. ఈ నాటిక పలువురి మన్ననలు పొందింది. సన్నివేశానికి తగ్గట్టుగా సన్నివేశ పాటలు పలువురిని ఆకర్షించాయి.

కేశినేని నాని జీవితం ప్రజా సంక్షేమానికే అంకితం

- టిడిపి ఎ.కొండూరు మండల పార్టీ అధ్యక్షులు గడ్డి కృష్ణారెడ్డి

ప్రజాశక్తి-ఎ.కొండూరు : విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శ్రీనివాస్(నాని) తన జీవితాన్ని ప్రజాసేవకు అంకితం చేసి ప్రజా సమస్యల పరిష్కారానికి అహర్నిశలు కషి చేస్తున్నారని ఉమ్మడి కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ మాజీ ఉపాధ్యక్షుడు, ఏ కొండూరు మండల పార్టీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గడ్డి కృష్ణారెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రమైన ఏ కొండూరులో ఎంపీ కేసినేని నాని జన్మదిన సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆయన ఏ. కొండూరులో స్థానిక విలేకరులతో మాట్లాడుతూ విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గం నుండి వరుసగా రెండుసార్లుగెలిచి ఎంపీ కేశినేని నాని తన వ్యాపారాలను సైతం పక్కనపెట్టి ప్రజాసేవకే అంకితమయ్యారన్నారు రాజకీయ నాయకులు ఎవరైనా కేశినేని నానిని ఆదర్శంగా తీసుకొని ప్రజా సంక్షేమానికి పాటుపడాలని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి అయినా నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర అభివద్ధికి కషి చేశారని కానీ ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అభివద్ధి అనే పదానికి అర్థం లేకుండా చేశారని ఆయన ఆరోపించారు. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ హయాంలో జరిగిన అభివద్ధి తప్ప వైసీపీ పార్టీ అధికారంలోకి వచ్చి మూడున్నర సంవత్సరాలు గడుస్తున్న ఎక్కడా కూడా అభివద్ధి పనులు చేపట్టలేదని అన్నారు. గంపలగూడెం వద్ద కట్టేలేరు వంతెనను మూడు సంవత్సరాలు గడుస్తున్నా నేటికీ వంతెన నిర్మాణ పనులు చేపట్టలేదని దీనినిబట్టి అభివద్ధి ఎవరికి సాధ్యమో ప్రజలకు అర్థమవుతుందన్నారు.

జగన్‌కు ఎందుకంత భయం : కొనకళ్ల

మాట్లాడుతున్న కొనకళ్ల నారాయణరావు

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

జగన్ రెడ్డి పేద ప్రజలకు సంక్షేమం పేరుతో చేస్తున్న మోసాలు, మోసకారి సంక్షేమ పథకాలు, ప్రభుత్వ డొల్లతనం, ప్రభుత్వంపై ప్రజల్లో వ్యక్తమవుతున్న వ్యతిరేకత బయటపడుతున్నాయనే అక్కసుతో, కక్షపూరితంగా జీ ఓ 1ను తీసుకొచ్చారని మాజీ ఎంపి, టిడిపి జిల్లా అధ్యక్షులు కొనకళ్ళ నారాయణరావు విమర్శించారు. ఈనెల 27న తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్రపై ఆంక్షలు పెట్టిన వైసిపి ప్రభుత్వ తీరును నిరశిస్తూ ఆదివారం స్థానిక పార్లమెంట్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజలకు జగన్మోహనరెడ్డి చేస్తున్న ద్రోహాన్ని చంద్రబాబు తన రోడ్‌షోలు, బహిరంగ సభల్లో బయటపెడుతున్నారన్నారు. ప్రజల ఆదరణ చూసి జగన్‌రెడ్డి వెన్నులో వణుకు మొదలైందన్నారు. అందుకే ఏదో ఒక విధంగా చంద్రబాబు రోడ్‌షోలు, బహిరంగ సభలు, లోకేష్ పాదయాత్రలను ఆపాలనే దురుద్దేశంతో కందుకూరు, గుంటూరు ఘటనలను ఆధారంగా చేసుకుని జీవో 1ను తెచ్చారన్నారు. రాష్ట్ర ప్రజలకు రాజ్యాంగం ఇచ్చిన ప్రాథమిక హక్కులను హరించే విధంగా ఉందన్నారు. ఒక వ్యక్తి నిరసన తెలిపేహక్కు, భావ ప్రకటన హక్కు, సభలు, సమావేశాలు, ర్యాలీలు చేసే హక్కు వంటి ప్రాథమిక హక్కులపై జగన్ రెడ్డి వేటు వేశారన్నారు. పాదయాత్రలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా దానికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని ఆయన హెచ్చరించారు ఈ సమావేశంలో టిడిపి నాయకులు కొనకళ్ళ జగన్నాధరావు (బుల్లయ్య),గొర్రెపాటి గోపీచంద్, మోటమర్రి బాబా ప్రసాద్,బత్తిన దాస్,ఇలియాస్ పాషా, పిప్పళ్ల కాంతారావు, పి.కాశీవిశ్వనాథం, వంకా వెంకటేశ్వర్లు ,వాలిశెట్టి తిరుమలరావు, కారసాని శ్రీనివాసరావు, తలారి సోమశేఖర్, పి.వి.ఫణికుమార్, కుంచె నాని, సమతా కీర్తి, పాలపర్తి పద్మజ, లంకిశెట్టి నీరజ పాల్గొన్నారు.

పాదయాత్ర విజయవంతం కావాలని పూజలు

ప్రజాశక్తి-అవనిగడ్డ

తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ ఈనెల 27వ తేదీ నుండి యువగళం పేరుతో తలపెట్టనున్న పాదయాత్ర విజయవంతం కావాలని కోరుతూ అవనిగడ్డలోని తెలుగుదేశం పార్టీ నాయకులు ఆంజనేయస్వామి ఆలయంలో పూజలు నిర్వహించారు.

పూజల్లో పాల్గొన్న నాయకులు

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ నాయకుడు లోకేష్ పాదయాత్రకు సిద్ధమవుతుంటే వైసీపీ నేతలకు వణుకు పుడుతోందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, మండల అధ్యక్షులు యాసం చిట్టిబాబు, బండే రాఘవ, యలవర్తి చిన్న, బర్మా శ్రీనివాసరావు, పులిగడ్డ నాంచారయ్య, షేక్ బాబావలి, మెరుగు సోమిరెడ్డి, గుంటూరు వినయ్, లుక్కా శ్రీనివాసరావు, మెగావత్ గోపి, మొగల్ మురాద్, మహమ్మద్ ఖలీల్, చెన్ను గాంధీ, చెన్ను బాబూరావు, గుడివాడ మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న కొనకళ్ల నారాయణరావు

జంపాన నాగేశ్వరరావుకు నివాళి

ప్రజాశక్తి-ఉయ్యూరు

టీడీపీ వీరాభిమాని జంపాన నాగేశ్వరరావు మరణం పార్టీకి తీరని లోటని జిల్లా పార్టీ అధ్యక్షుడు, మాజీ ఎంపీ కొనకళ్ల నారాయణరావు అన్నారు. నాగేశ్వరరావు ఇటీవల అనారోగ్యంతో మరణించగా ఆదివారం ఆయన కుటుంభ్యులను పరామర్శించి, చిత్రపటం వద్ద నివాళులర్పించారు. జిల్లా రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం అధ్యక్షుడు కాగిత కొండ, పలువురు పార్టీ నాయకులు పాల్గొని నాగేశ్వరరావు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సాను భూతి తెలిపారు.

రైతుల సంక్షేమానికి నిరంతరం కృషి

వీరంకిలాకు పిఎసిఎస్ అధ్యక్షులు మైనేని కోటేశ్వరరావు

ప్రజాశక్తి-పమిడిముక్కల

నిరంతరం రైతులకు అందుబాటులో ఉండి వారి సంక్షేమానికి కృషిచేస్తున్నామని పమిడిముక్కల మండలం వీరంకిలాకు ప్రాథమిక సహకార పరపతి సంఘం (పిఎసిఎస్) అధ్యక్షులు మైనేని కోటేశ్వరరావు చెప్పారు. ఆయన ప్రజాశక్తికి ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. వ్యవసాయానికి రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు, పురుగుమందులను సకాలంలో అందజేస్తున్నామన్నారు. వ్యవసాయానికి ఖరీఫ్, రబీ పంటల సాగునిమిత్తం రుణాలు ఇస్తున్నామని చెప్పారు. రైతుల, కౌలు రైతులకు అవసరమైన వ్యవసాయ సేవలు, సదుపాయాలను అందజేస్తున్నామని వివరించారు. కృష్ణాజిల్లా సహకార కేంద్ర బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు సహాయ సహకారాలతో వీరంకిలాకు పిఎసిఎస్‌ను అభివృద్ధి పథంలో నడుపుతున్నామన్నారు. పామర్రు నియోజకవర్గ శాసనసభ్యులు కైలే అనిల్ కుమార్ ఆశీస్సులతో పిఎసిఎస్ ద్వారా రైతులకు అన్ని రకాల వ్యవసాయ సేవలను అందించటానికి కృషిచేస్తామన్నారు. రాష్ట్రముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి రాష్ట్రాన్ని నవరత్న పథకాలు అమలు చేయటం ద్వారా ప్రగతిపథంలో నడిపిస్తున్నారన్నారు. పామర్రు నియోజకవర్గంలో ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ అభివృద్ధికి నిరంతరం పరితపిస్తున్నారని వివరించారు.

పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్‌చేస్తున్న ఎంపిపి తుంగల సుమతీదేవి

రోడ్డు భద్రతా నియమాలను పాటించాలి

ప్రజాశక్తి-కోడూరు

ఆటో డ్రైవర్లు రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని కోడూరు ఎస్ఐ వి.రాజేంద్రప్రసాద్ కోరారు. 34వ జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా ఆదివారంనాడు స్థానిక పోలీసు స్టేషన్ వద్ద నుండి ప్రధాన సెంటర్ వరకు ఆటోలతో ర్యాలీ నిర్వహించారు. వి.రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ఆటో డ్రైవర్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు. ఆటోలు నడిపేటప్పుడు ఎవ్వరూ కూడా లౌడ్ స్పీకర్లు పెట్టరాదన్నారు. ఆ విధంగా పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆటోలని వేగంగా నడపొద్దని కోరారు. తప్పనిసరిగా, రోడ్డు ప్రమాణాలను పాటిస్తూ ఆటోలని నడపాలన్నారు. డ్రైవర్ సీటు ముందు అటువైపు గానే, ఇటువైపు గానే ఎవరిని కూడా ఎక్కించొద్దన్నారు. ఆటోలో నలుగురికి మించి ప్రయాణికులను ఎక్కిస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రతి ఒక్కరూ కూడా తప్పనిసరిగా రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ ప్రశాంత్ కిషోర్, సిబ్బంది,ఆటో డ్రైవర్లు, యజమానులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎస్ఐ రాజేంద్రప్రసాద్

నేడు కలెక్టరేట్లో స్పందన కార్యక్రమం

కలెక్టరేట్ (కృష్ణా) : మచిలీపట్నం కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం ఉదయం 10: 30 గంటల నుండి ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమం జరుగుతుందని కలెక్టర్ పి. రంజిత్ భాషా ఒక ప్రకటనలో తెలిపారు. ఆయా శాఖల ఉన్నతాధికారులు ఉదయం 10 గంటలకు స్పందన కార్యక్రమానికి తప్పనిసరిగా హాజరు కావాలని కోరారు. డివిజన్, మండల స్థాయిలోనూ స్పందన కార్యక్రమం జరుగుతుందని పేర్కొన్నారు.

నేడు డయల్ యువర్ డిఎం కార్యక్రమం

ప్రజాశక్తి-అవనిగడ్డ

అవనిగడ్డ ఏపీఎస్ఆర్టీసీ డిపోలో సోమవారం డయల్ యువర్ డిఎం కార్యక్రమం నిర్వహించనున్నట్లు డిపో మేనేజర్ కె.హనుమంతరావు తెలిపారు. ఉదయం 11 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు జరుగుతుందని పేర్కొన్నారు. ప్రయాణికులు చరవాణి : 9959225466లో సంప్రదించాలని కోరారు.

శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి జోగి రమేష్

నేరుగా ప్రజల వద్దకే సంక్షేమ పథకాలు : జోగి

ప్రజాశక్తి-గూడూరు

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం వారి చెంతకే నవరత్న పథకాలను చేరుస్తున్నారని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ అన్నారు. గూడూరు మండలం ఐదుగుళ్ళపల్లి సచివాలయం పరిధిలోని రామన్నపేట గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాల ద్వారా గ్రామస్తులకు అందిస్తున్న లబ్ధి వివరాల కరపత్రాలను అందించి వివరించారు. మంత్రి ఒక పక్క గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తూనే మరోపక్క రూ.2.12 కోట్ల విలువైన పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. రామన్నపేటలో రూ.21.80 లక్షల నిధులతో నిర్మించిన రైతు భరోసా కేంద్రం, రూ.42.80 లక్షలతో ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘ భవనంతో పాటు ప్రహరీ గోడ, రూ.82.05 లక్షలతో అంతర్గత సిమెంట్ రోడ్లు, రూ.25.50 లక్షలతో ఆర్డబ్ల్యూఎస్ పైపులైన్ తో పాటు చెరువుకు ర్యాంపు నిర్మాణం, దాతల సహకారంతో నిర్మించిన ఆర్ఓ ప్లాంట్ లను ప్రారంభోత్సవం చేశారు. రూ.40 లక్షల నిధుల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న మార్కెట్ యార్డు గోడౌన్ కు మంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడారు. గూడూరు ఎంపిపి సంగా మధుసూదన రావు, గూడూరు జెడ్పిటీసి వేముల సురేష్ వెంకట రంగబాబు, సర్పంచి మురాల కవిత, స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ కారుమంచి కామేశ్వరరావు, ఆర్బీకే చైర్మన్ లుక్కా ఏలేషు, పిఎసిఎస్ చైర్మన్ మురాల వెంకటప్పయ్య, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గొర్రెపర్తి రవికుమార్, పెడన ఇంచార్జ్, గూడూరు మండల ఎంపీడీవో డి. సుబ్బారావు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

తుంగల సుమతీదేవి పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి-అవనిగడ్డ

అవనిగడ్డ మండల పరిషత్ అధ్యక్షురాలు తుంగల సుమతి దేవి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఆదివారం ఆమె స్వగహం వద్ద ప్రజా ప్రతినిధులు పార్టీ నాయకులు బంధువుల సమక్షంలో కేక్ కట్ చేయగా ఆమెకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా పుష్పగుచ్చాలు అందజేసి సుమతి దేవి దంపతులను దుశ్యాలువలు తో సత్కరించారు ఈ సందర్భంగా రాజీవ్ సెంటర్లో అనాధలు యాచకులు దిక్కులేని వారికి భోజనం ప్యాకెట్లు అందజేసి అందులో మహిళలకు దుస్తులు కూడా పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి చింతలపూడి లక్ష్మీనారాయణ మండల పార్టీ అధ్యక్షులు రేపల్లె శ్రీనివాసరావు లంకమ్మ అమ్మవారి టెంపుల్ మాజీ చైర్మన్ చింతలపూడి బాలు గ్రామ ఉపసర్పంచ్ గాజుల జై గోపాల్ మండల పరిషత్ కోఆప్షన్ సభ్యులు షేక్ నజీర్ భాష మండల ట్రేడ్ యూనియన్ నాయకులు గార్లపాటి గోపి తదితరులు పాల్గొన్నారు

పేదలకు దుస్తులు పంపిణీచేస్తున్న ఎంపిపి

గుడివాక శేషుబాబు పుట్టిన రోజు వేడుకలు

ప్రజాశక్తి-అవనిగడ్డ

జనసేన మండల అధ్యక్షులు గుడివాక శేషుబాబు పుట్టినరోజు వేడుకలు అవనిగడ్డలోని ఆయన స్వగృహం వద్ద ఘనంగా నిర్వహించారు. ఆదివారం పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో శేషుబాబు కేక్ కట్ చేశారు. ఆయనకు కేక్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు బొప్పన భాను, తుంగల నరేష్, గౌస్, కాటమ, రాజనాల వీరబాబు, తోట ఆంజనేయులు, పప్పుశెట్టి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

మొదటిపేజీ తరువాయి

తడిసిన ధాన్యం అమ్ముడుపోయేనా?

రంగు మారింది. నూర్పిళ్ళు తర్వాత ఈ తడిచిన ధాన్యాన్ని మిల్లర్లు అడిగిన ధరకు రైతులు, కౌలు రైతులు అమ్ముకోవాల్సిన దుస్థితి ఏర్పడింది. రైతు భరోసా కేంద్రాలు(ఆర్‌బికె)ల్లో ధర నిర్ణయిస్తారని ప్రభుత్వం చెబుతున్న మాటలు ఆచరణకు నోచుకోవడం లేదు. కామన్ రకానికి 75 కిలోల బస్తాకు రూ. 1530, ఏగ్రేడ్ రకానికి రూ.1545 చొప్పున మద్దతు ధర ఇవ్వాల్సి ఉంది. తడిచిన ధాన్యానికి ఒక్కో బస్తాకు రూ. 250 నుండి రూ. 545 వరకు మిల్లర్లు కోత పెడుతున్నారు. బస్తాకు రూ. 1000 నుంచి రూ.1300కు మాత్రమే కొనుగోలు చేస్తున్నారు. ఎకరానికి రూ.40 వేలు పెట్టుబడి పెట్టి పంట సాగు చేస్తే రూ.30 వేలు చేతికి రావడం లేదని రైతులు వాపోతున్నారు. ఈ నేపథ్యంలోనే ఇటీవల మొవ్వ మండలంలో క్షేత్రస్థాయిలో పర్యటించిన కౌలు రైతు సంఘం నాయకులు ధాన్యం అమ్మకాల్లో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించారు. రైతులు నష్టపోకుండా నిబంధనలు సడలించి తడిచిన ధాన్యం కొనాలని డిమాండ్ చేస్తున్నారు. మిల్లర్లు దందాను అరికట్టి, ఆర్బీకేల ద్వారా ధాన్యం కొనుగోలు చేసి రైతు, కౌలు రైతులకు మద్దతు ధర అందించాలని డిమాండ్‌తో తహశీల్దార్‌తో రాయబారానికి సిద్ధమయ్యారు. ఎపి కౌలు రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి శీలం నారాయణ ఆధ్వర్యంలో మండలంలో ఇప్పటికే విస్తృత ప్రచారం నిర్వహించారు. రైతుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం తలపెట్టిన ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం ద్వారా సమస్య పరిష్కారం దిశగా అడుగులు పడతాయని రైతులు, కౌలు రైతులు ఆశిస్తున్నారు.

కార్పొరేట్లను ప్రోత్సహిస్తోన్న ప్రభుత్వం

లేదన్నారు. బడ్జెట్లో రెండు సంవత్సరాలు కేటాయించిన బీసీ సబ్ ప్లాన్ నిధులు రూ.35 వేల కోట్లలో ఒక్క వృత్తి దారుల కుటుంబానికి కూడా రూపాయి ఖర్చు పెట్టింది లేదన్నారు. బీసీల్లో అత్యంత వెనుకబడిన వృత్తిదారులకు సైతం ప్రభుత్వం ద్వారా ఎలాంటి ఆర్థిక సహాయం అందటం లేదన్నారు. నైపుణ్యంతో చేసే వృత్తుల (చేతి మిషనరీ) వారు కార్పొరేట్ శక్తులతో పోటీ పడలేక లేక ఇబ్బందులకు గురౌతున్నారన్నారు. ఇప్పటికైనా రాష్ట్రప్రభుత్వం బీసీలను, వత్తిదారులను మాటలతో మభ్యపెట్టకుండా బీసీ సబ్ ప్లాన్‌కి కేటాయించిన నిధులను వత్తిదారుల సంక్షేమానికి ఖర్చు చేయాలని డిమాండ్ చేశారు. ఈనెల 30వ తేదీన విజయవాడలో జరిగే వృత్తిదారుల రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సదస్సులో వాకా రామచంద్రరావు, అంకా ప్రసాద్, చేనేత కార్మిక సంఘం నాయకులు గోరురాజు, పంచల నరసింహారావు, వడ్డెర వత్తిదారుల సంఘం నాయకులు చంద్రగిరి శివ నాగమల్లేశ్వరరావు, చల్లా చిన్నారావు, స్వర్ణకారుల సంఘం నాయకులు శాంతా చారి, టైలర్ వృత్తి దారుల సంఘం నాయకులు అనకాపల్లి లాజర్, రజక వృత్తిదారుల సంఘం జిల్లా అధ్యక్షులు పిడసనగంటి పాండురంగారావు, వేమవరపు నాగేశ్వరరావు, నైనవరపు శేషు పాల్గొని ప్రసంగించారు. ఏడు వృత్తి రంగాల నుంచి 50 మంది సదస్సులో పాల్గొన్నారు.

పేద మహిళలకు ఆర్థిక భరోసా కల్పనకు కృషి

ప్ర: సున్నా వడ్డీ , ఆసరా పథకం ద్వారా గ్రూపులకు ఎంత లబ్ధి చేకూరింది?
రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు ఈ పథకాలు అమలవుతున్నాయి. సున్నా వడ్డీ పథకంలో ఈ ఏడాది 29, 440 గ్రూపులకు రూ.24.08 కోట్లు మంజూరైంది. గడిచిన మూడేళ్ల కాలంలో మొత్తం రూ.63.79 కోట్లు ఇచ్చాం. ఆసరా పథకం ద్వారా 2022-23లో 26,330 గ్రూపులకు రూ.496.56 కోట్లు అందనుంది. 2020-21లో 26,126 గ్రూపులకు రూ.246.22 కోట్లు, 2021-22లో 26,330గ్రూపులకు రూ.250.34 కోట్లు అందాయి.

ప్ర: చేయూత పథకం ఎందరికి అందింది?
మహిళలు సుస్థిర జీవనోపాదులు ఏర్పాటు చేసుకుని ఆదాయ వనరులను పెంచుకోవడానికి వైఎస్సార్ చేయూత పథకం ద్వారా ప్రభుత్వం సాయం అందిస్తోంది. 45 నుండి 65 ఏళ్ళ మధ్య వయస్సు గల ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల మహిళలకు ఏటా ఒక్కొక్కరికి రూ.18,750 చొప్పున నాలుగేళ్లలో రూ.75 వేలు ఆర్థిక సహాయం. చేస్తోంది. 2020-21లో 98,778 మందికి రూ.185.21 కోట్లు, 2021-22లో రూ.1,01, 991 మందికి రూ.191.23 కోట్లు, రూ.2022-23లో 98,952 మందికి రూ.185.54 కోట్లు చొప్పున మూడేళ్ళలో రూ. 561. 98 కోట్లు అందజేశాం.

ప్ర: గ్రూపుల్లోని మహిళలకు ఇతర ఆర్థిక సాయాలు ఏమన్నా అందుతున్నాయా?
జ : నవరత్నాలు పేదలందరికీ ఇళ్ళు పథకంలో జిల్లాలో మొదటి విడతగా ఏడు నియోజకవర్గాల్లోని 33,969 మంది లబ్ధిదారులకు ఇల్లు కట్టించి ఇచ్చే క్రమంలో డిఆర్‌డిఎ-వైఎస్సార్ క్రాంతి పథం నుండి 26,621 మందికి ఒక్కొక్కరికి రూ.35 వేలు చొప్పున ఇన్షియేటివ్ మొబలైజేషన్ అడ్వాన్స్‌గా మంజూరు చేశాం. జగనన్న తోడు పథకం ద్వారా రోడ్డు పక్కన , ఫుట్‌పాత్‌ల పైన , ప్రభుత్వ, ప్రయివేటు స్థలాల్లో తోపుడు బండ్లపైన చిరు వ్యాపారాలు చేసుకుంటున్న వారికి వడ్డీ లేకుండా ఒక్కొక్కరికి రూ.10 వేలు చొప్పున ఈ ఏడాది 40,382 మందికి రూ.40.26 కోట్లు రుణాలు మంజూరయ్యాయి. వీటితోపాటుగా ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక సంక్షేమ పథకాలు వర్తిస్తున్నాయి.

ప్రభుత్వ విద్యను కాపాడుకుందాం

ఎన్‌టిఆర్ జిల్లా నూతన కమిటీ

సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు డివి కృష్ణ మాట్లాడుతూ పిఆర్‌సి ఉద్యమంలో ఉపాధ్యాయుల పాత్ర అభినందనీయమన్నారు. ప్రభుత్వం నిర్బంధం మానుకోకపోతే భవిష్యత్తులో ఉపాధ్యాయుల ఆగ్రహానికి గురికాక తప్పదన్నారు. ఉపాధ్యాయులు, ఉద్యోగుల జీతాలు నోటీసు బోర్డులో పెట్టడాన్ని తప్పుబట్టారు. ఎమ్మెల్యేలు, ఎంపీల జీతాలు కూడా పబ్లిక్ నోటీసులో పెట్టాలని డిమాండ్ చేశారు. అనంతరం జరిగిన యుటీఎఫ్ కౌన్సిల్ సమావేశంలో విద్యారంగం, ఉపాధ్యాయుల సమస్యలపై చర్చించారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

ఈ సందర్భంగా ఎన్టీఆర్ జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షులుగా మచ్చ శ్రీనివాస్, అధ్యక్షులుగా కే శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శిగా ఎ.సుందరయ్య, కోశాధికారిగా మహేశ్వర వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా డి అపర్ణ, కార్యదర్శులుగా పులి శ్రీనివాసరావు, కే గంగరాజు, బీసీహెచ్ సూర్యనారాయణ, డి.హరిప్రసాద్, బి.రెడ్ స్టార్ రత్న కమలబాబు, ఎం శ్రీనివాసరావు, పి భవాని, ఆడిట్ కమిటీ కన్వీనర్ పి నాగేశ్వరరావు, కన్వీనర్ ఎన్ ముత్తయ్య, ఎ. గోపాలకష్ణ, షేక్ హుస్సేన్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా యుటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏఎల్ కుసుమకుమారి, పరిశీలకులుగా ఎ.కృష్ణసుందరరావు వ్యవహరించారు. అనంతరం నందిగామ ఎమ్మెల్యేను సన్మానించారు.

యుటిఎఫ్ అదనపు భవనం ప్రారంభం

నందిగామ పట్టణంలో ఆదివారం యుటిఎఫ్ అదనపు కార్యాలయంను యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నక్కా వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్సి కెఎస్ లక్ష్మణరావు, మాజీ ఎంఎల్సి బొడ్డు నాగేశ్వరరావు, యుటి ఎఫ్ రాష్ట్ర, జిల్లా నాయకులు ఎస్పి మనోహర్, కే.శ్రీనివాసరావు, ఎ.సుందరయ్య, మహేశ్వర వెంకటేశ్వ రరావు, ఎ.అపర్ణ, సంజీవరెడ్డి, పి ఎస్ హరినాథరెడ్డి, కుంచం లక్ష్మీ నారాయణ, గంగరాజు పాల్గొన్నారు.

ప్రశాంతంగా కానిస్టేబుల్ పరీక్ష

15,817 మంది హాజరయ్యారు. ఆలస్యంగా పరీక్షా కేంద్రాలకు చేరుకున్న 30 మంది అభ్యర్థులను లోనికి అనుమతించలేదు. జిల్లా ఎస్పీ పి.జాషువా స్వీయ పర్యవేక్షణలో పూర్తి పారదర్శకంగా, నిస్పక్షపాతంగా పరీక్షలు జరిగాయి. పరీక్షా అభ్యర్థులకు ముందుగానే పాటించాల్సిన నియమ, నిబంధనలు పరీక్షా కేంద్రాల వద్ద హాజరు కావాల్సిన సమయం ముందుగానే అభ్యర్థులకు ప్రకటించారు. జిల్లా వ్యాప్తంగా 359 మంది పోలీసు అధికారులు, సిబ్బందితో బందోబస్తు అందులో మహిళా అభ్యర్థుల కోసం ప్రత్యేకంగా సిబ్బందిని కేటాయించారు. ఫ్లయింగ్ స్క్వాట్స్ నిరంతరం పరీక్ష కేంద్రాల వద్ద తనిఖీలు నిర్వహించాయి. పెనమలూరు పరిధిలోని పలు పరీక్ష కేంద్రాలకు ఆంధ్రప్రదేశ్ పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డ్ ఛైర్మన్ మనీష్ కుమార్ సిన్హ, విజయవాడ నగర కమిషనర్ కాంతీరాణా టాటా, జిల్లా ఎస్పీ పి జాషువా విస్తతంగా పర్యటించారు. బందోబస్తు ఏర్పాట్లు, అభ్యర్థులను తనిఖీ విధానం, అభ్యర్థులు పరీక్షకు హాజరు వివరాలు ఎగ్జామ్ కన్వీనర్లను అడిగి తెలుసుకున్నారు. **గుడివాడ :** స్థానిక వికెఆర్&వియన్‌బి ఇంజనీరింగ్ కళాశాలలో కానిస్టేబుల్ రాత పరీక్షలు ఆదివారం ప్రశాంత వాతవరణంలో జరిగాయి. **గుడ్లవల్లేరు :** కానిస్టేబుల్ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని గుడివాడ రూరల్ సీఐ జయ కుమార్ తెలిపారు. స్థానిక కాలేజీల్లో మొత్తం 2944 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరు కావాల్సి ఉండగా 2511 మంది అభ్యర్థులు హాజరైనట్లు తెలిపారు. ఎస్ఆర్ శేషాద్రి రావు ఇంజనీరింగ్ కాలేజీలో 1672 మందికి గాను 1423 మంది హాజరు కాగా, ఏ ఏఎన్ఎం అండ్ వి వి ఎస్ ఆర్ ఎస్ పాలిటెక్నిక్ కాలేజీలో 960 మందికి గాను 823 మంది హాజరు కాగా, వివి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మసీ కాలేజీలో 312 మందికి గాను 265 మంది హాజరయ్యారన్నారు. గుడ్లవల్లేరు ఎస్సై వి.ఏసేబు, పోలీస్ శాఖ సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

పరీక్షా కేంద్రాలను పరిశీలిస్తున్న సిపి, ఎస్‌పి

విఫిసో నూతన కమిటీ ఎన్నిక

అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా గోళ్ల నారాయణరావు, డివి రాజు

ప్రజాశక్తి-విజయవాడ: విజయవాడ ఫిల్మ్ సొసైటీ (విఫిసో) స్వర్ణోత్సవంలో భాగంగా కార్యదర్శి కృష్ణకిషోర్ అధ్యక్షతన స్థానిక బాలోత్సవ్ భవన్‌లో ఆదివారం జరిగిన సర్వసభ్య సమావేశంలో 2023-24 సంవత్సరానికి నూతన కమిటీ ఎన్నికయింది. కమిటీ గౌరవ అధ్యక్షులుగా విజయవాడ సబ్ కలెక్టర్, అధ్యక్షులుగా గోళ్ల నారాయణ రావు, ఉపాధ్యక్షులుగా జంపా క్రిష్ణకిషోర్, పి మోహన్ రామ్ ప్రసాద్, డాక్టర్ జి వి పూర్ణచెంద్, చిన్నం రామ క్రిష్ణ, ప్రధాన కార్యదర్శిగా డివి రాజు, కార్యదర్శులుగా ఎన్ వి వి నాగరాజు, వెంకట్ కొల్లూరి, కోశాధికారి గా బొబ్బిలి ప్రభాకర్ రావు, సహాయ కోశాధికారిగా అన్నే భాస్కర్ రావు, కార్యవర్గంగా కే జే చందర్ రావు, కొడాలి రవిబాబు, బండారు దుర్గా రావు, నందు పరిమి, రత్నం రమేష్, యమ్ రాఘవేంద్ర, జీవి రంగారెడ్డి, ఇ. తిరుపతయ్య, జేవి సుబ్రమణ్యం ఎన్నికయ్యారు. విఫిసో కార్యవర్గం సమాశాన్ని త్వరలో నిర్వహించి, ఫిబ్రవరి నుండి చలనచిత్రాలను ప్రదర్శించాలని జంపా క్రిష్ణకిషోర్ ఈ సందర్భంగా తెలిపారు.సమావేశం ముందుగా 50 సంవత్సరాల్లో నిర్వహించిన కార్యక్రమాలను కృష్ణకిషోర్ వివరించారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాలకే గర్వకారణమైన విజయవాడ నగర ప్రజలకు, మీడియా రంగానికి, ప్రదర్శనలకు కారణమైన థియోటర్స్ యాజమాన్యాలకు వి ఫి సొ తరుపున వారు కృతజ్ఞతలు తెలిపారు. రాబోవు కాలంలో కొత్త ప్రణాళికలు ప్రకటిస్తూ, ప్రభుత్వం, ప్రజల నుంచి సహకారం తీసుకుంటూ జాతీయ, అంతర్జాతీయ విదేశీ చలనచిత్రాలను ప్రదర్శించాలని సమావేశం నిర్ణయించింది. గోవాలో జరుగుతున్నట్లుగా చలన చిత్రోత్సవాలను స్థానిక మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రంలోని చుక్కపల్లి పిచ్చయ్య ఏసి ఆడిటోరియంలో ప్రదర్శించాలని నిర్ణయించారు. సొసైటీ ఉపాధ్యక్షులు ఎన్‌వివి నాగరాజు, మాజీ కార్యదర్శి పి మోహన్ రామ్ ప్రసాద్, కోశాధికారి బొబ్బిలి ప్రభాకర్ రావు, నగర ప్రముఖులు గోళ్ల నారాయణరావు, యంబివికె కార్యదర్శి పిన్నమనేని మురళీకష్ణ ,విద్యావేత్త ఎస్ ఆర్ పరిమి తదితరులు మాట్లాడారు.

ఆకర్ణణీయంగా లెనోవో ల్యాప్‌టాప్

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: సాంకేతిక అగ్రగామి సంస్థ లెనోవో 13వ జెన్ ఇంటెల్ కోర్ ప్రాసెసర్ శక్తితో కూడిన ల్యాప్‌టాప్‌ను విడుదల చేసినట్లు లెనోవో సంస్థ ప్రతినిధి రామరాజు తెలిపారు. ఇది హైబ్రిడ్ ఆర్కిటెక్చర్ పనితీరుపై ఆధారపడి అత్యంత ఆకర్షణీయమైన పనితీరును అందిస్తుందన్నారు.

ప్రకటన

ఇందు మూలముగా నా క్లయింటు తిమ్మన రాజేష్ గారి భార్య తిమ్మన హిందు గారికి వారి తండ్రి గారు అయిన గుండాబత్తిన వెంకటరమణ గారి నుండి వీలునామా ద్వారా సంక్రమించిన అస్థిని తన భర్తగారు అయిన నా క్లయింట్ తిమ్మన రాజేష్ గారికి గిఫ్ట్ డిడ్ ద్వారా సంక్రమించిన నాగాయలంక మండలం నంగేగడ్డ గ్రామ రెవెన్యూ విలేజ్ ఆర్.ఎస్.నెం. 487/13 నందు 0.49 సెంట్లు వ్యవసాయ భూమికి సంబందించి కోడూరు మండలం కోడూరు పి.ఎ.సి.ఎస్ లో ఎల్.టీ. లోన్ కొరకు ధరకాస్తు చేసుకున్నారు. కావున సదరు వ్యవహారానికి సంబంధించి ఎవరికైనను ఏటువంటి అభ్యంతరాలు గాని, జప్తులు, చార్జీలు క్లైయిములు తనఖాలు అగ్రిమెంట్ కోర్టు తగాదాలు ఉన్న యెడల నేటి నుంచి 15 దినములలోపు ఈ క్రింది చూపిన చిరునామాకు వ్రాతపూర్వకంగా తెలియజేయగలరు. తదుపరి అభ్యంతరాలకు నా క్లయింట్ భాధ్యులు కాదు.

<u>షెడ్యూలు</u>:- కృష్ణాజిల్లా. అవనిగడ్డ సబ్‌రిజిస్ట్రారు వారి యిలాకా నాగాయలంక మండలం, నంగేగడ్డ రెవెన్యూ గ్రామం ఆర్.ఎస్. నెం. 487/13లో 0.49 సెంట్లు వ్యవసాయ భూమికి గల హద్దులు: **తూర్పు:** పంట బోదు, **ధక్షణం:** గుండాబత్తిన ధర్మావతి గారి భూమి వగైరా, **పడమర:** మద్ది రామబాణం గారి భూమి, **ఉత్తరం:** వక్కపట్ల మురళీ గారి భూమి.

సనకా విజయ గోపాలకృష్ణా
న్యాయవాది
సెల్: 8639031461, అవనిగడ్డ

కోర్టు ప్రకటన

In the court of I Addl Junior Civil Judge - cum - I Additional Metropolitan Magistrate, Vijayawada. O.S No: 2036/2019
Between :-
UNION BANK OF INDIA, E- ANDHRA BANK (RECENTLY THE ANDHRA BANK MERGED WITH UNION BANK OF INDIA) Ramavarappadu BRANCH, Rep by its MANAGER. ....Plaintiff
AND
.M/s.Sri Sai Mango Tree Resaurent Ac Rep by its managing Partner D.Kavitha & 2others ....Defendants
To,
1) M/S.Sri Sai Mango Tree Restaurent Ac Rep by its managing Partner D.Kavitha W/o Sailesh, Hindu aged about 41 years Business, R/o Flat No: 202, Sitha Rama Residency, Nagarjuna Nagar, Colony, Vijayawada-8 ....Ist Defendant
2) D.Kavitha W/o Sailesh, Hindu aged about 41 years Business, R/o Flat No: 202,Sitha Rama Residency, Nagarjuna Nagar, Colony,Vijayawada-8 ..2nd defendant
4) Dronavalli Sailesh S/o RatnakaraRao,Hindu aged 46 years,Business, R/o Flat No: 202,Sitha Rama Residency, Nagarjuna Nagar, Colony,Vijayawada-8 ....4th defendant

పై నెంబరు దావాలో వాది తనకు రావాలసిన బాకీ మొత్తం ను రాబట్టు కొనుటకు ప్రతివాదులు పై దావా దాఖలా చేసియున్నారు. సదరు ప్రతివాదులైన 1వ,2వ.మరియు 4వ వార్లుకు ఎన్నిసార్లు కోర్టు వారు నోటీసులు పంపిన తీసుకొనకుండా త్రిప్పిపంపిన కారణంగా మీ హాజరు నిమిత్తం శ్రీ కోర్టువారు ది.07-02-2023న వాయిదా వేసినారు. సదరు తేదిన ఉదయం గం॥ 10.30ని॥లకు పై కోర్టు వారి ఎదుట 1వ,2వ, మరియు 4వ ప్రతివాదులు హాజరై తమకు గల ఆక్షేపణలు తెలుపుకొన వలెను.లేనియెడల మీ పరోక్షంగా తీర్మానం చేయగలరని తెలియజేయడమైనది.
(శ్రీకోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది: 07-02-2023
ఇట్లు :-
P.Phanindra, Advocate,
Plot no:122, P&T Colony-2,
Vijayawada-10.Cell Ph: 9440772767

చెత్త సమస్యకు పరిష్కారమెప్పుడో?

ప్రజాశక్తి-గన్నవరం

గన్నవరం పంచాయతీకి చెత్త డంపింగ్ సమస్య పెద్ద గుదిబండలా మారింది. పట్టణంలో 21 వార్డులు ఉండగా ప్రతిరోజూ 15 ట్రాక్టర్ల చెత్త వస్తోంది.

గన్నవరం-ఆగిరిపల్లి రోడ్డులో పొగలు ఇలా...

ఈ చెత్తను ట్రాక్టర్ల ద్వారా గొల్లనపల్లి క్వారీ గోతుల్లో పోసేవారు. అయితే చుట్టుపక్కల ఉన్న రైతులు అభ్యంతరాలు వ్యక్తం చేయడంతో ఏడాది క్రితం నుంచి సమస్య మొదలయ్యింది. గడచిన వర్షాకాలంలో చెత్తను ఆగిరిపల్లి రోడ్డుకు ఇరువైపులా పోశారు. వానలకు చెత్త కుళ్లిపోయి తీవ్ర దుర్గంధం వెదజల్లింది. అటుగా ప్రయాణించే జనాలు వాంతులతో బాధపడ్డారు. ఈ క్రమంలో జిల్లా అధికారులు జోక్యం చేసుకుని ఆ చెత్తను మళ్లీ గొల్లనపల్లి ఏరియాలోని క్వారీ గోతుల్లోకి పోయించారు. ఆ తర్వాత మళ్లీ స్థానికులు అడ్డం పడడంతో చెత్తను ఆగిరిపల్లి రోడ్డు ఇరువైపులా పోయడం మొదలుపెట్టారు. కాల్చి వేయడంతో పెద్ద ఎత్తున పొగ రావడం వల్ల ఇళ్లల్లో ఉండలేని పరిస్థితి వచ్చింది. ప్రయాణికులు ప్రమాదాలకు గురౌతున్నారు.

పొగతో ఊపిరాడటం లేదు : పాలడుగు నాని

చెత్తకు నిప్పు పెట్టడం వల్ల వస్తున్న పొగతో ఇళ్లల్లోని వారికి ఊపిరి ఆడటం లేదు. రాత్రుళ్లు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తోంది. దుర్గంధం భరించలేకపోతున్నాం. చుట్టుపక్కల వారు ఆసుపత్రులకు వెళ్లాల్సి వస్తోంది. చెత్తను వేరే చోటికి తరలించేందుకు రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలి. గొల్లనపల్లి ఏరియాలో ఆర్ఎస్ నెంబరు.88లో గతంలో కేటాయించిన స్థలాన్ని అప్పగించాలి.

చెత్త డంపింగ్‌కు స్థలాన్ని కొనుగోలు చేయాలి

కాట్రగడ్డ శేషు

గన్నవరంలో సేకరిస్తున్న చెత్తను డంపింగ్ చేయడానికి ప్రభుత్వం 10 నుంచి 20 ఎకరాల వరకు కొనుగోలు చేసి ఇవ్వాలి. మర్లపాలెం ఏరియాలో క్వారీ గోతులు ఉన్నాయని వాటిని కొనుగోలు చేసినా ఫర్వాలేదు. లేదంటే అక్కడ ప్రభుత్వ భూమి 20 ఎకరాలు ఉంది. రైతులకు డబ్బులు ఇచ్చి తీసుకుని డంపింగ్ యార్డ్‌గా మార్చుకోవచ్చు. ఈ పని ప్రభుత్వమే తక్షణం చేయాలి.

పంచాయితీ దృష్టి పెట్టాలి : ఉప్పలపాటి బాజి

చెత్త డంపింగ్‌కు అవసరమైన స్థల సేకరణకు పంచాయతీ ప్రత్యేక దృష్టి పెట్టాలి. కోట్ల రూపాయలు అవినీతి జరిగిందని జిల్లా అధికారులు తేల్చి కొంతమందిపై చర్యలు తీసుకున్నారు. అయితే డబ్బులు రికవరీ చేయడం మర్చారు. ప్రజల సొమ్ము దుర్వినియోగమైనా ఎందుకు రికవరీ తెలియడం లేదు. పంచాయతీ ఆదాయంలో కొంత భాగాన్ని కేటాయిస్తే మిగిలింది ప్రభుత్వం ఇచ్చి భూమిని కొనుగోలు చేయొచ్చు. సొంత భూమి ఉంటేనే చెత్త పోయడానికి వీలుంటుంది. ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడటం మానేసి చెత్త డంపింగ్‌కు స్థలం సేకరణ చేస్తే మంచిది. లేదంటే

ఫైన్ క్వాలిటీగా ఎంటియు 1061 రకం వరి ధాన్యం

తప్పును సరిదిద్దిన పౌరసరఫరాలశాఖ అధికారులు

'ప్రజాశక్తి' వార్తకు స్పందన

ప్రజాశక్తి - విజయవాడ రూరల్

ధాన్యం కొనుగోలు అధికారిక వెబ్‌సైట్‌లో ఎంటియు 1061 రకం వరి ధాన్యం ఫైన్ క్వాలిటీ (గ్రేడ్ -ఎ)గా నమోదవుతోంది. ఇటీవల వెబ్‌సైట్‌లో ఎంటియు 1061 రకం వరి ధాన్యం సాధారణ రకంగా నమోదుకావడంతో, కృష్ణాజిల్లా రైతులు ఏకంగా రూ.12.60 కోట్లను నష్టపోయారు. దీనిపై ప్రజాశక్తిలో ఈ నెల 20న 'అధికారుల తప్పిదం' శీర్షికన ప్రచురితమైన వార్తకు పౌరసరఫరాలశాఖ ఉన్నతాధికారులు స్పందించారు. పౌరసరఫరాల శాఖ అధికారులు లోపాన్ని సరిదిద్దారు. రాష్ట్రమంతా ఒకలా, కృష్ణాజిల్లాలో మరోలా ఉండటంతో, జరిగిన తప్పిదాన్ని సరిచేశారు. దీంతో ఈ నెల 20వ తేదీ నుంచి ధాన్యం కొనుగోలు అధికారిక వెబ్‌సైట్‌లో ఎంటియు 1061 రకం వరి ధాన్యం గ్రేడ్-ఎ రకంగా నమోదవుతోంది. దీంతో రైతులు క్వింటాల్‌కు రూ.2,060 ధరను పొందే అవకాశం కలిగింది. ఇప్పటి వరకు సాధారణ రకంగా నమోదు కావడంతో రైతులు క్వింటాల్‌కు రూ.2,040 ధరను పొందటంతో, రూ.20 చొప్పున నష్టపోయారు. కృష్ణా జిల్లా రైతులు దాదాపు రూ.12.60 కోట్లు నష్టపోయారని, త్వరలోనే ఆయా రైతుల బ్యాంకు ఖాతాల్లో ఆ మొత్తాన్ని జమ చేసేందుకు అధికారులు చర్యలు చేపడుతున్నట్లు పౌరసరఫరాల శాఖ అధికారులు తెలిపారు.

'ప్రభుత్వం దిగొచ్చే వరకూ పోరాటం'

ప్రజాశక్తి-గన్నవరం

ప్రభుత్వం దిగొచ్చి తమ సమస్యలు పరిష్కరించే వరకు పోరాటం ఆగదని విమానాశ్రయ నిర్వాశితుల పోరాట కమిటీ నాయకులు తిరివీధి ఏసురత్నం స్పష్టం చేశారు. గన్నవరం మండలం దావాజీ గూడెం గ్రామంలో 77 రోజులుగా జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు విమానాశ్రయ నిర్వాశితుల శిబిరం ఆదివారం కూడా కొనసాగింది. ఏసు రత్నం మాట్లాడుతూ విమానాశ్రయ నిర్వాశితుల సమస్యలు ఎవరికీ పట్టడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాశితులు పాల్గొన్నారు.

దీక్షల్లో కూర్చున్న బాధితులు

అయ్యదేవర, మాడపాటిలకు నివాళి

ప్రజాశక్తి-నందిగామ

పట్టణంలోని ఎన్.ఎస్.పి. కాలనీ కళాకారుల సంక్షేమ భవన్ ఆవరణలో బళ్లారి రాఘవ కళా సమితి ఆధ్వర్యంలో అయ్యదేవర కాళేశ్వరరావు - మాడపాటి హనుమంతరావుల జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు పాల్గొని అయ్యదేవర,మాడపాటి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం స్థానిక నాయకులు పాలేటి సతీష్ - రేపాల మోహన్ రావు లు అందజేసిన ఆర్థిక సహాయాన్ని ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు కళాకారులకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో బొబ్బిళ్ళపాటి గోపాలకృష్ణ సాయి, వైసిపి నాయకులు, బళ్లారి రాఘవ కళాశాల సభ్యులు, పలువురు కళాకారులు పాల్గొన్నారు.

రాహుల్ యాత్రను బలపర్చండి : బొర్రా కిరణ్

ప్రజాశక్తి-నందిగామ

చేయి చేయి కలుపుదాం రాహుల్ గాంధీ యాత్రను బలపర్చాలని డీసీసీ అధ్యక్షులు బొర్రా కిరణ్ పేర్కొన్నారు. ఆదివారం నందిగామ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మాజీ ఏఎంసీ చైర్మన్లు పాలేటి సతీష్, జగ్గయ్యపేట ఇన్ ఛార్జ్ కర్నాటి అప్పారావు, సీనియర్ నాయకులు రేపాల మోహనరావు మాట్లాడారు. పీసీసీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు పిలుపు మేరకు ఈనెల 26 నుంచి మార్చి 26వ తేదీ వరకు ఎన్టీఆర్ జిల్లాలో యాత్ర జరుగుతుందన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలకు వివరిస్తామన్నారు. పీసీసీ కార్యదర్శి పోతురాజు ఏసుదాస్, గోపు నరేంద్ర, మంద వజ్రయ్య, నలజాల ధనుంజయరావు, వేముల జయరాజ్, కామ శ్రీను, గింజుపల్లి అనిల్ కుమార్, దాచేపల్లి వీరభద్రరావు, షేక్ కాజా, షేక్ జహంగీర్ బాషా, నాగేశ్వరరావు, శ్యాం బాబు, చిట్టిబాబు, వేల్పుల శ్రీహరి, వేల్పుల శివకృష్ణ పాల్గొన్నారు.

నిత్యావసర సరుకులు పంపిణీ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట

ప్రముఖ వ్యాపారి తుమ్మపల్లి సాయిచంద్ పుట్టినరోజు సందర్భంగా ఆదివారం నిరుపేద కుటుంబానికి నిత్యావసర వస్తువులను కృష్ణాజిల్లా ఆర్యవైశ్య సమైక్య సేవా కమిటీ చైర్మన్ కాకరపర్తి సోమేశ్వరరావు ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. తుమ్మేపల్లి వెంకటేశ్వర్, వాసవి కపుల్స్ క్లబ్ కార్యదర్శి పెనుమూడి సత్యనారాయణ పాల్గొన్నారు.

కోడి పందేల శిబిరంపై మెరుపు దాడి

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్

మచిలీపట్నంలోని బందరుకోటలో భారీగా కోడి పందాలు నిర్విహిస్తున్నారన్న సమాచారంతో స్థావరంపై ఆదివారం పోలీసులు మెరుపు దాడి చేశారు. పోలీసులు ఐదుగురు పందెం రాయుళ్లు,15 పందెం కోళ్ళతో పాటు 65 ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నారు. బందరు డిఎస్‌పి మాసుం భాషా ఆధ్వర్యంలో టౌన్ సీఐ ఆర్.రవికుమార్ మెరుపు దాడి నిర్వహించారు. పట్టుబడిన పందెం రాయుళ్ళను పోలీసులు స్టేషనుకు తరలించారు. సోమవారం కోర్టులో హాజరు పరచనున్నట్లు సీఐ తెలిపారు. కోడిపందేలపై దాడి చేసి భారీగా వాహనాలు, పందెం కోళ్ళను పట్టుకున్న సీఐ రవికుమారును జిల్లా ఎస్పీ జాషువా అభినందించారు.

రోడ్డుప్రమాదంలో వ్యక్తికి గాయాలు

ప్రజాశక్తి-గన్నవరం(హనుమాన్ జంక్షన్)

బాపులపాడు మండలంలోని హనుమాన్ జంక్షన్‌లో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో చంద్రశేఖర్‌కు గాయాలయ్యాయి. ఫూటుగా మద్యం సేవించి రాంగ్‌రూట్లో రోడ్ మధ్యలో కమాన్ కట్ట భుజాన వేసుకుని తూలుతూ వెళ్తున్నాడు. ఎదురుగా వస్తున్న ఆటో డ్రైవర్ పక్కవైపు నుంచి పోనిచ్చాడు. వెనుక వస్తున్న టూ వీలర్ వాహనం ఢీ కొట్టింది. తలకి తీవ్ర గాయమైంది.

గిడుగు వెంకట రామ్మూర్తి వర్థంతి

ప్రజాశక్తి-అవనిగడ్డ

తెలుగు వ్యవహారిక భాషా పితామహుడు గిడుగు వెంకట రామమూర్తి వర్ధంతి సభను అవనిగడ్డ గాంధీ క్షేత్రంలో

గిడుగు వెంకట రామ్మూర్తి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. రామ్మూర్తి చిత్రపటానికి పూలదండలు వేసి నివాళులర్పించారు. తెలుగు భాషకు ఆయన చేసిన సేవలను ప్రస్తుతించారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, మండల అధ్యక్షులు యాసం చిట్టిబాబు, నాయకులు బండే రాఘవ, బర్మా శ్రీనివాసరావు, పులిగడ్డ నాంచారయ్య, గుంటూరు వినయ్, షేక్ బాబావాలి, మెరుగు సోమిరెడ్డి, మహమ్మద్ ఖలీల్, మెగావత్ గోపి, మొగల్ మురాద్, యలవర్తి చిన్నా, చెన్ను గాంధీ, చిన్ను బాబూరావు, గుడివాక మల్లికార్జునరావు, కొట్టి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

శ్యామ్‌కిషోర్ ఆర్థిక సాయం

ప్రజాశక్తి-అవనిగడ్డ

ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ రెండోవార్డుకు చెందిన సైకం రామాంజనేయులకు శ్రీరామ వెల్ఫేర్ సొసైటీ నిర్వాహకులు తోట శ్యామ్ కిషోర్ నాయుడు రూ.5000 ఆర్థిక సహాయం అందజేశారు. రామాంజనేయులు నాగాయలంక మండలం నాచుకుంట గ్రామానికి చెందిన వ్యక్తి కాగా అవనిగడ్డ

ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్న శ్యామ్‌కిశోర్‌నాయుడు

రెండో వార్డులో నివాసం ఉంటూ చిరు వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఇటీవల వేకనూరు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో అతడికి కాలికి తీవ్ర గాయమైంది. విజయవాడలో చికిత్స అనంతరం ఇంటికి చేరుకోగా శ్యామ్ కిషోర్ ఆదివారం పరామర్శించి నగదు సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు లుక్కా పిచ్చయ్య, ఆర్టీసీ యూనియన్ నాయకులు అర్జునరావు, రేమాల శ్రీనివాసరావు బచ్చు శ్రీనివాసరావు నాగిడి అమలేశ్వరరావు లంకె అర్జున్ కొక్కిలిగడ్డ నాగరాజు పఠాన్ గౌస్ ఖాన్ సాయి పనింద్ర పీ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు

అభివృద్ధికి అడ్డు కారాదు : సుబ్రహ్మణ్యం

ప్రజాశక్తి-అవనిగడ్డ

జనసేన పార్టీ పేరుతో దక్షిణచిరువోలులంక గ్రామంలో జరుగుతున్న అభివద్ధి కార్యక్రమాలను ఆటంక పర్చరాదని ఆ పార్టీ నాయకులు మత్తి సుబ్రహ్మణ్యం కోరారు. ఆదివారం గ్రామంలోని జగనన్న కాలనీ వద్ద విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామ సర్పంచ్ సంక సుబ్రమణ్యం వాళ్ళ తాతల కాలం నుంచి గ్రామంలో పేదలకు పలు అభివృద్ధి కార్యక్రమాలు చేసేవారన్నారు. జగనన్న కాలనీకి, ప్రభుత్వ కార్యాలయాలకు ఉచితంగా తమ పొలం రెండున్నర ఎకరాలు కేటాయించినట్లు తెలిపారు. ఆ భూమి నుండి లబ్ధిదారులు ఉచితంగా మట్టి తోలుకుంటున్నారన్నారు. ఇటీవల జనసేన పార్టీ పేరుతో కొందరు గ్రామానికి వచ్చి అక్రమ మట్టి తవ్వకాలంటూ అడ్డుకోవటమే కాకుండా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయటం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన కార్యకర్తలు రవి, గ్రామ పెద్దలు, మహిళలు, గృహ లబ్ధిదారులు పాల్గొన్నారు.

గ్రామస్తుల నుంచి సంతకాలు తీసుకుంటున్న సుబ్రహ్మణ్యం

సీనియర్ సాఫ్ట్‌టెన్నిస్ జట్ల ఎంపిక

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: కృష్ణాజిల్లా సాఫ్ట్ టెన్నిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా సీనియర్ సాఫ్ట్ టెన్నిస్ పురుషుల, మహిళల జట్లను ఎంపిక చేసినట్లు జిల్లా సంఘ ప్రధాన కార్యదర్శి డి.దిలీప్‌కుమార్ తెలిపారు. ఎంపికైన జట్లు ఫిబ్రవరి 11, 12 తేదీల్లో కడపలో జరుగనున్న రాష్ట్రస్థాయి సీనీయర్ సాఫ్ట్ టెన్నిస్ ఛాంపియన్ షిప్‌లో పాల్గొంటాయన్నారు. పురుషుల విభాగంలో జి.అజయ్‌కుమార్, ఎస్.విహిత్, వి.నవీన్, కె.హరేంద్ర రెడ్డి, ఎమ్.రేవంత్, వై.ఇషాన్, ఎమ్.సూర్య తేజశ్విన్, వై.ఎస్.వి.కార్తికేయ, మహిళల విభాగంలో ఎన్.అనూష, ఎస్.యశస్వి, పి.లావణ్య, ఎమ్.భావన, సిహెచ్.గీత ప్రీతి, జి.శ్వేతలు ఎంపికయ్యారు. జట్ల సభ్యులకు అధ్యక్షుడు వి.శ్రీనుబాబు, కోశాధికారి కె.రవి కుమార్ శుభాకాంక్షలు తెలిపారు.

ఎంపి కేశినేని జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-వన్‌టౌన్: విజయవాడ ఎంపీ కేశినేని శ్రీనివాస్ జన్మదినం సందర్భంగా ఆదివారం 39వ డివిజన్ టిడిపి అధ్యక్షుడు కె.శివ ఆధ్వర్యంలో స్థానిక కుమ్మరిపాలెం సెంటర్‌లో సీనియర్ నాయకులు ఎమ్ఎస్ బేగ్ కేక్ కట్ చేశారు. ఈ

కార్యక్రమంలో 38వ డివిజన్ అధ్యక్షుడు సురభి బాలు, 39వ డివిజన్ అధ్యక్షుడు కె శివ, డివిజన్ ప్రధాన కార్యదర్శి కండవెళ్ళి సాంబ శివయ్య, సీనియర్ నాయకులు సారిపల్లి రాధాకృష్ణ, పెందుర్తి శ్రీనివాస్ పాల్గొన్నారు. పశ్చిమ నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు ఆర్.మాధవ అధ్వర్యంలో 48వ డివిజన్‌లోని స్థానిక చిట్టినగర్ సెంటర్లో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగు యువత అధ్యక్షులు నాగూర్‌వలీ, ఆర్.మాధవ, రాష్ట్ర బిసి సెల్ అధికార ప్రతినిధి గూడేల శ్రీనివాస్, ఉప్పాడి రాము, బొడ్డుపల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న సంగీత ప్రదర్శనలు

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: శాస్త్రీయ సంగీత వ్యాప్తి కోసం, పరిరక్షణ కోసం ఆవిర్భవించిన శ్రీ సుబ్రహ్మణ్య మహతి సంగీత సమితి నిర్వహిస్తున్న సంగీత కార్యక్రమాలలో భాగంగా ఇటీవల శాస్త్రీయ సంగీత పోటీలు నిర్వహించింది. ఆ క్రమంలో స్టార్ హాస్పిటల్స్ హైదరాబాద్ ,శ్రీ శివరామకష్ణ క్షేత్రం (రామకోటి) సౌజన్యంతో ఆదివారం శాస్త్రీయ సంగీత పోటీలలో విజేతలకు వేదికను కల్పిస్తూ స్వర లయ సౌరభం పేరిట నిర్వహించిన కార్యక్రమంలో విజేతల ప్రదర్శనలు అందరి అభినందనలు అందుకున్నాయి. అన్ని విభాగాలలో

ప్రథమ, ద్వితీయ, తృతీయ పోటీల విజేతలు వరుసగా ప్రదర్శనలిచ్చారు. వి.భాను గాత్రం, మంగళగిరి శ్రీవ్యాస్ గాత్రం, కె శ్రావ్య శివాని గాత్రం, కె మహిత్ గాత్రం, ఎ శతి, వి సాత్విక వీణ వాదనం, వి శ్యామకృష్ణ జతిలయ వాద్యం, నిమ్మగడ్డ నయన గాత్రం, డి మహాలక్ష్మి వీణా వాదనం, డి నాగఫణి కృష్ణ వీణా వాదనం, టి.పవిత్ర జతిలయ విన్యాసం, ఆర్ అయ్యన్ ప్రణతి గాత్రం, డివిఎన్ మనసిజ వయోలిన్, పిఎన్ఎల్ మహతి గాత్రం వాగ్గేయకారుల కతుల, కీర్తనలతో జరిగిన ప్రదర్శనలు విజేతలకు శాస్త్రీయ సంగీతంపై గల భక్తిని, శ్రద్ధను, కృషిని ప్రకటితం చేశాయి. ఈ కార్యక్రమాన్ని సమితి ప్రధాన కార్యదర్శి సివి రావు నిర్వహించగా ప్రసిద్ధ గాత్ర సంగీత విద్వాంసులు పోపూరి గౌరీనాథ్ విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.

సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

టోయింగ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర తొలి మహాసభలో నేతలు

ప్రజాశక్తి-విజయవాడ: కేరళ ప్రభుత్వం తరహాలో మోటార్ కార్మికులకు ప్రమాద బీమా వర్తించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని సిఐటియు నేతలు డిమాండ్ చేశారు. నూతనంగా ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ టోయింగ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర మొదటి మహాసభ ఆదివారం విజయవాడ బిఆర్‌టిఎస్ రోడ్డులోని నండూరి ప్రసాదరావు భవన్‌లో జరిగింది. ఈ మహాసభకు ఇమ్మంది నాగరాజు అధ్యక్షత వహించగా ఆంధ్రప్రదేశ్ ఆలిండియా రోడ్ ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు నన్నపనేని శివాజీ, రాష్ట్ర కోశాధికారి కె.దుర్గారావు మాట్లాడుతూ రవాణా, సేవ రంగాల్లో ముఖ్యపాత్ర పోషిస్తున్న మోటారు రంగం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాల ఫలితంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుందన్నారు. 30 శాతం పెంచిన రోడ్ టాక్స్, జిఒ నెంబర్ 21 రద్దు చేయాలని కోరారు. అనంతరం 17 మందితో నూతన కమిటీ ఏర్పడింది. కమిటీ గౌరవాధ్యక్షులుగా కె.దుర్గారావు, అధ్యక్షులుగా ఈడుపుగంటి యుగంధర్, ఉపాధ్యక్షులుగా ఎ.ప్రసాద్, మంగలి నాగరాజు, ప్రధాన కార్యదర్శిగా ఇమ్మంది నాగరాజు, సహాయ



మాట్లాడుతున్న శివాజీ

కార్యదర్శులుగా హరూన్ బాష, గంట దశరధరాం, కోశాధికారిగా నడికట్ల ప్రవీణ్ రాజు, కమిటీ సభ్యులుగా పి. హేమసుందర్, డి.రవికిరణ్, జి.రవిచంద్ర, సయ్యద్ మాబ్ జానీ, ఎండి ఇమ్రాన్, జి.వి.రమణారెడ్డి, ఎస్.అమీర్ బాష, విశ్వనాథ్, రాజు తదితరులు ఎన్నికయ్యారు.

వైభవంగా జైనుల గురుప్రతిమ శోభాయాత్ర

ప్రజాశక్తి-వన్‌టౌన్: నగరంలోని జైనుల గురు శ్రీమత్ రాజేంద్రసూరీశ్వరజీ ప్రతిమ శోభాయాత్ర ఆదివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. నగరంలోని శ్రీ రాజేంద్ర సురీశ్వరజీ జైన్ గురుమందిర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గవర్నర్‌పేటలోని జైన మందిరంలో ఏర్పాటు చేయనున్న రాజేంద్ర సురీశ్వరజీ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో భాగంగా ఆదివారం ఆయన విగ్రహాన్ని శోభాయాత్రగా ఆలయ ప్రాంగణానికి తీసుకొచ్చారు. స్థానిక తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రం నుంచి నిర్వహించిన శోభాయాత్రలో ప్రముఖ జైనగురువు డాక్టర్ వైభవ్‌రత్న విజయజీకు జైనులు స్వాగతం పలికి ఉత్సవానికి ఆహ్వానించారు. ట్రస్ట్ అధ్యక్షులు భవర్‌లాల్‌జైన్ మాట్లాడుతూ ఈ నెల 22 నుంచి 29వ తేదీ వరకు విశేషమైన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. ప్రముఖ జైన గురువు శ్రీ డాక్టర్ వైభవ్‌రత్న విజయజీ ఆధ్వర్యంలో జైన మత సంప్రదాయంలో ఆయా వైధిక కార్యక్రమాలు జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రముఖులు చంపాలాల్ జైన్, దినేష్‌కుమార్ జైన్, మనోహర్‌మాల్ జైన్, దినేష్‌జైన్, కిషోర్‌కుమార్ జైన్, గిషాలాల్ జైన్, తేజరాజ్‌సోలంకి, పర్శమాల్‌జైన్, పుఖరాజ్‌జైన్, సూరజ్‌మాల్‌జైన్ తదితరులు పాల్గొన్నారు.



నలుగురికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-వన్‌టౌన్: పోతిన రామారావు చారిటబుల్ ట్రస్ట్ తరపున నలుగురికి ఆర్థిక సాయం అందజేశారు. పశ్చిమ నియోజకవర్గ కార్యాలయంలో ఆదివారం కాలేష పీర్‌కు రూ. 4 వేలు, బంకా రమణకు రూ.4 వేలు, శ్రీనుకు రూ.3 వేలు, ఎ.మహాలక్ష్మికి రూ.3 వేలు జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పోతిన వెంకట మహేష్ అందజేశారు.

వెలంపల్లి పర్యటన

ప్రజాశక్తి-వన్‌టౌన్: సమస్యల పరిష్కారం కోసమే గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మాజీ మంత్రి, ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు చెప్పారు. ఆదివారం స్థానిక 45వ డివిజన్‌లోని 138వ సచివాలయం పరిధిలో 173వ రోజు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గడపగడపకు వెళ్లి ప్రజలకు ఈ మూడేళ్ల కాలంలో ప్రభుత్వపరంగా జరిగిన సంక్షేమ పథకాల వివరాలు తెలియచేస్తూ సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో 45వ డివిజన్ కార్పొరేటర్ మైలవరపు మాధురి లావణ్య, వైసీపీ నాయకులు మైలవరపు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

దుర్గగుడిలో సూర్యోపాసన సేవలు

ప్రజాశక్తి-వన్‌టౌన్: మాఘమాసం పురస్కరించుకొని దుర్గగుడిలో ఈ నెల 22వ తేదీ నుండి ఫిబ్రవరి 20వ తేదీ వరకు మాఘ మాసంలో వచ్చే ఆదివారాలు, రథ సప్తమి, ఏకాదశిలు, పూర్ణిమ మొత్తం ఎనిమిది రోజుల్లో లోకకళ్యాణార్థము సూర్యోపాసన సేవలు నిర్వహించనున్నట్లు ఆలయ అధికారులు ఆదివారం తెలిపారు. అందులో భాగంగా ఆదివారం అరుణ పారాయణ సౌరము, సూర్య నమస్కారములు, సూర్యుని జపములు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి దర్బముళ్ళ భ్రమరాంబ పాల్గొన్నారు.

'టిడ్కో ఇళ్లు లబ్దిదారులకు కేటాయించాలి'

ప్రజాశక్తి-వన్‌టౌన్: టిడ్కో ఇళ్లు వెంటనే లబ్దిదారులకు కేటాయించాలని లేకుంటే ఉద్యమిస్తామని సిపిఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు

హెచ్చరించారు. జగనన్న ఇళ్ల నిర్మాణానికి రూ.5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సీపీఐ 43వ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఊర్మిళ నగర్‌లో సంతకాలు సేకరణ కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం కట్టించిన ఇళ్లు జగన్ ఇవ్వక పోవటం అంటే దేవుడు వరమిచ్చినా పూజారి ఇవ్వనట్లుగా ఉందన్నారు. జగనన్న ఇళ్ల స్థలాలు ఇవ్వకుండా, పత్రాలు ఇవ్వటం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో పంచదార్ల దుర్గాంబ, బాలయ్య, ఉస్మాన్, సైకం నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఏబీసీ నూతన బ్రాంచి ప్రారంభం

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: మానవ మెదడు ఎంతో అద్భుతమైన అవయవమని, అందులో వచ్చే మార్పుల అధ్యయనానికి ఎన్నో పరిశీలనలు జరుగుతున్నాయని ఏబీసీ ఇమేజింగ్ అండ్ డయాగ్నస్టిక్స్ సీనియర్ కన్సల్టెంట్ రేడియాలజిస్ట్ డాక్టర్ టి.రాజేశ్వరరావు అన్నారు. మెదడుకు సంబంధించిన అతి సూక్ష్మ ప్రాంతాలను చిత్రీకరించేందుకు ప్రపంచవ్యాప్తంగా రూపొందించిన అధునాతన యంత్రాలను విజయవాడలో అందుబాటులోకి తెచ్చామన్నారు. విజయవాడ సూర్యారావుపేట డోర్నకల్ రోడ్డులో ఏబీసీ ఇమేజింగ్ అండ్ డయాగ్నస్టిక్స్ నూతన బ్రాంచిని ఆదివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంఆర్ఐ స్కానింగ్ అనేది మాగ్నెటిక్ రిజొనెన్స్ ఇమేజింగ్ సాంకేతికతతో పని చేస్తుందని తెలిపారు. మాగ్నెటిక్ పవర్ ఆధారితంగా శరీర అవయవాల్లోని అత్యంత సూక్ష్మ సిగ్నల్స్‌ను చిత్రీకరించే అధునాతన యంత్రాలు ఏబీసీలో అందుబాటులో ఉన్నాయనివివరించారు. మానవ మెదడు పూర్తి అనాటమీ, బ్లడ్ సర్క్యులేషన్, ట్యూమర్, ఇన్ఫెక్షన్, ఫంక్షనింగ్ తదితరాలను చిత్రీకరించే అడ్వాన్స్‌డ్ సదుపాయాలతో కూడిన ఎంఆర్ఐ ద్వారా పూర్తి రిపోర్ట్ తీయగలమని తెలిపారు. ఎంఆర్

మామోగ్రఫీ ఫెటల్ ఎంఆర్ఐ, ఎంఆర్ఐ జాయింట్స్, ఎంఆర్ఐ బ్రెయిన్, స్పైన్, నెక్ యాంజియో, పెరిఫరల్ యాంజియో తదితర అన్ని రకాల పరీక్షలనూ అధునాతన పరికరాలతో, అత్యంత నాణ్యతతో కూడిన చిత్రాల ద్వారా అతి తక్కువ సమయంలో అందించడం ఏబీసీ ప్రత్యేకత అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏబీసీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ టి.గౌతమిచౌదరి, ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ కార్తీక్ తుమ్మల, జనరల్ ఫిజీషియన్ డాక్టర్ సి.సత్య, కన్సల్టెంట్ రేడియాలజిస్టులు డాక్టర్ కౌశిక్ తుమ్మల, డాక్టర్ జి.మమత తదితరులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి-వీరులపాడు: వీరులపాడు ప్రెస్‌క్లబ్ నూతన కమిటీ ఎన్నిక ఆదివారం జరిగింది. గౌరధ్యక్షునిగా లాల్ అహ్మద్ గౌస్, అధ్యక్షునిగా గోపిశెట్టి వరప్రసాద్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యదర్శిగా ఐలపోగు రవికుమార్, ఉపాధ్యక్షులుగా అమరా ఉదయ భాస్కర్, వేమూరి సురేష్, కోశాధికారిగా పమిడిమర్రి జగన్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విలేకరుల సమస్యలు పరిష్కారమే ధ్యేయంగా నూతన కార్యవర్గం పనిచేస్తుందని తెలిపారు. ఇళ్ల స్థలాల సమస్యలపై ప్రజాప్రతినిధులకు వినతిపత్రాలు అందజేయనున్నట్లు చెప్పారు. జుజ్జూరు గ్రామంలో ప్రెస్‌క్లబ్‌కు మరమ్మతులు నిర్వహించి వచ్చే నెలకు ప్రారంభోత్సవానికి సిద్ధం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గురజాల శ్రీనివాసరావు, ప్రత్తిపాటి శ్రీనివాసరావు, వేమూరి సురేష్, కీసర వెంకటరత్నం, తాళ్ల శ్రీనివాసరావు, కామాల ప్రసాద్, గోపి, చిన్న గౌస్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.